## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :155 | శనివారం, జనవరి 4, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## ప్రపంచ మార్కెట్ కైవసం చేసుకునే స్థాయికి తెలుగు సినీ పరిశ్రమ చేరడం గర్వకారణం: చంద్రబాబు



- హైదరాబాదులో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు
- హాజరైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు
- గిడుగు రామ్మూర్తి, రామోజీరావు వంటి పెద్దలను స్మరించుకోవాలని వెల్లడి
- వివిధ రంగాల్లో తెలుగువారు బ్రహ్మాండంగా రాణిస్తున్నారని హర్షం

హైదరాబాదులో ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని, వివిధ రంగాల్లో తెలుగు వ్యక్తుల ఘనతలను కొనియాడారు. తెలుగు భాషాభివృద్ధి కోసం శ్రద్ధ పెట్టిన గిడుగు రామ్మూర్తి పంతులు గారిని, రామోజీరావు వంటి పెద్దలను ఒక్కసారి స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీరంతా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. "రాజకీయాల్లో

(మిగతా 2వ పేజీలో)



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

- ఫార్ములా ఈ-రేసింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ
- ఈ నెల 6న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం
- దాన కిశోర్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఏసీబీ

## రాబడి సరిపోవడం లేదు: సీఎం రేవంత్



- ప్రతి నెలా రూ.18,500 కోట్ల ఆదాయం వస్తోంది.. కనీస అవసరాలకే రూ.22,500 కోట్లు కావాలన్న సీఎం
- సమస్యల పరిష్కారానికి ధర్నాలే అవసరం లేదు... చర్చల ద్వారా పరిష్కారమవుతాయన్న సీఎం
- సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదని స్పష్టీకరణ

ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోయిందని, ప్రతి నెల వస్తోన్న రాబడి సరిపోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిలో మార్పులు తీసుకురావడానికి కాస్త సమయం పడుతుందన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల కొన్ని సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోయిందని, దీంతో పలు సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నట్లు చెప్పారు. ప్రతి నెలా ప్రభుత్వానికి రూ. 18,500 కోట్ల ఆదాయం వస్తోందని, అది సరిపోవడం లేదన్నారు. కనీస అవసరాలకే ప్రతి నెల రూ. 22,500 కోట్లు కావాలన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు తీసుకురావడానికి ఇంకాస్త సమయం పడుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ధర్నాలే చేయాల్సిన అవసరం లేదన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. రాజకీయాల కోసం కొందరు నిరసనలను, ధర్నాలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ నేతల ఉచ్చులో పడితే చివరకు నష్టపోయేది ఉద్యోగులే అన్నారు. ఒప్పంద ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఉన్నప్పటికీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సర్వశిక్షా అభియాన్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేస్తే కోర్టుల్లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అవకాశం లేకపోయినప్పటికీ రెగ్యులరైజ్ కోసం పట్టుబడితే సమస్య

(మిగతా 2వ పేజీలో)



## చైనా కొత్త వైరస్‌పై స్పందించిన కేంద్ర ప్రభుత్వం

- ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదన్న డీజీహెచ్‌ఎస్
- డేటా ప్రకారం ఎలాంటి మార్పులు లేవన్న డీజీహెచ్‌ఎస్ ఉన్నతాధికారి
- శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



## అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా: కవిత



## రైతుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించం

::: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ



- గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టామన్న మోదీ
- మేం అద్దాల మేడలో ఉండటం లేదన్న ప్రధాని
- పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని
- బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ: మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను

(మిగతా 2వ పేజీలో)

## రేపటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం... ప్రారంభించనున్న నారా లోకేశ్



- ఇంటర్మీడియట్‌ను బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు
- డొక్కా సీతమ్మ పథకం పేరిట ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- రేపు విజయవాడలో లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేశ్

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేయాలని నిర్ణయించారు. రేపు (జనవరి 4) విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 398 పాఠశాలలు అనుసంధానమై ఉండగా, అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలను కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు.

## ప్రపంచ మార్కెట్ కైవసం చేసుకునే స్థాయికి

# తెలుగు సినీ పరిశ్రమ చేరడం గర్వకారణం: చంద్రబాబు

నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, జీఎంసీ బాల యోగి, వెంకయ్యనాయుడు... సుప్రీంకోర్టు సీజేఐగా జస్టిస్ కోకా సుబ్బారావు, జస్టిస్ ఎన్వీ రమణ వంటి తెలుగు వారు తమ పదవుల్లో రాణించారు. ఇవాళ తెలుగు వారు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. క్రీడల్లో కరణం మల్లీశ్వరితో ప్రారంభమైన ప్రస్థానం... పుల్లెల గోపీచంద్, ద్రోణవల్లి హారిక, వీవీఎస్ లక్ష్మణ్, వెంకటపతిరాజు, పీవీ సింధు, పెంటేల హరికృష్ణ, కోనేరు హంపి, మొన్ననే సెంచరీ కొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి వరకు ఎంతోమంది తెలుగువారు క్రీడల్లో బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. మరోవైపు... మొన్నటివరకు చెన్నైలో ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమను హైదరాబాదుకు తీసుకురావాలని మేమంతా ప్రయత్నాలు చేశాం. ఇవాళ తెలుగు ఫిలిం ఇండస్ట్రీని చూస్తే భారతదేశంలోనే నెంబర్ వన్ చిత్ర పరిశ్రమగా తయారైంది. ప్రపంచ మార్కెట్ ను కైవసం చేసుకునే స్థాయికి తెలుగు చిత్ర పరిశ్రమ చేరుకోవడం మనందరికీ గర్వకారణం. కూచిపూడి నృత్యం గురించి చెప్పుకోవాల్సి వస్తే... ఆ కళా రూపం మన సొంతం. ఎన్నో ఏళ్లుగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా ఉన్న బతుకమ్మ కూడా ఇలాంటిదే. పొట్టి శ్రీరాములు సంకల్పం మనలో ఉంది... టంగుటూరి ప్రకాశం పంతులు గుండె ధైర్యం మనలో ఉంది... అల్లూరి సీతారామరాజు పౌరుషం మనలో ఉంది... ఎన్టీఆర్ ఆత్మాభిమానం మనలో ఉంది... పీవీ నరసింహారావు చాణక్యనీతి, తెలివితేటలు మనలో ఉన్నాయి... ఇవన్నీ ఉండగా నా ఆకాంక్ష ఒక్కటే. 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ కమ్యూనిటీ ఏదంటే... దానికి చిరునామాగా తెలుగు జాతి ఉండాలనేదే నా ఆకాంక్ష. అది జరగాలంటే ఒక సంకల్పం ఉండాలి. అందుకోసం కృషి చేయాలి.

ఒకప్పుడు హార్డ్ వర్క్ చేసేవారు... కానీ ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలి. ఒకప్పుడు కష్టపడి పనిచేయాలని చెప్పేవారు. కానీ ఇప్పుడు టెక్నాలజీ వచ్చింది... స్మార్ట్ గా పనిచేస్తే ఏదైనా సాధ్యమే అని చెబుతున్నా. టెక్నాలజీ వల్ల నష్టాలు ఉన్నాయి, దీని వల్ల మానవ సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయని చాలామంది అంటున్నారు. అయితే టెక్నాలజీని సరైన రీతిలో ఉపయోగిస్తే ప్రపంచాన్ని కూడా శాసించే శక్తి వస్తుంది. అదే టెక్నాలజీకి బానిసగా మారి, దుర్వినియోగం చేస్తే పిచ్చి పట్టే పరిస్థితి వస్తుంది! ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచ తెలుగు




సమాఖ్య మహాసభలను ఏర్పాటు చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. భగవంతుడు నాకు ఎంత శక్తి ఇస్తాడో అంత శక్తినీ ఉపయోగించి... తెలుగుజాతిని నెంబర్ వన్ చేసేందుకు ఏమేం చేయాలో అవన్నీ చేస్తాను. తెలుగు జాతి అంతా ఒక్కటే... మనకు విభేదాల్లేవు. అన్ని విషయాల్లో తెలుగు వారు సమష్టిగా దూసుకుపోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఇలాంటి మహాసభల వల్ల మనలో ఉన్న సంకల్పం పట్ల పునరంకితం అయ్యేందుకు అవకాశం ఏర్పడుతుంది" అని చంద్రబాబు వివరించారు.

# చైనా కొత్త వైరస్‌పై స్పందించిన కేంద్ర ప్రభుత్వం

**ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదన్న డీజీహెచ్ఎస్**

**డేటా ప్రకారం ఎలాంటి మార్పులు లేవన్న డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి**

**శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**



చైనాలో వెలుగు చూసిన కొత్త వైరస్‌పై భారత కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సేవల సంస్థ (డీజీహెచ్ఎస్) స్పందించింది. చైనాలో కొత్త వైరస్ కారణంగా అక్కడ ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రులకు వరుస కడుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. ఇది ప్రపంచాన్ని మరోసారి ఆందోళనకు గురి చేస్తోంది. చైనా కొత్త వైరస్‌పై డీజీహెచ్ఎస్ స్పందించింది. ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదని తెలిపింది. చైనాలో వెలుగు చూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ వ్యాప్తి పట్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ మేరకు డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ ఆందోళన కలిగిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, ఈ వైరస్ సాధారణ జలుబుకు కారణమయ్యే ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని డాక్టర్ అతుల్ తెలిపారు. వృద్ధులు, పిల్లల్లో ఇది ఫ్లూ వంటి లక్షణాలను చూపిస్తుందని తెలిపారు. మన దేశంలోనూ శ్వాసకోశ సంబంధిత వైరస్ వ్యాప్తికి సంబందించిన డేటాను విశ్లేషించామన్నారు. డిసెంబర్ వరకు ఉన్న డేటా ప్రకారం ఎలాంటి గణనీయమైన మార్పులు కనిపించలేదన్నారు. సాధారణంగా శీతాకాలంలో శ్వాసకోశ వైరస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయన్నారు. ఇందుకోసం ఆసుపత్రులు ఇతర సామగ్రి, బెడ్స్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజలు అన్ని శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దగ్గు, జలుబు ఉన్న వ్యక్తులు అందరిలో కలవకపోవడమే మంచిదన్నారు. అలా చేస్తే ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి ఉండదన్నారు. మామూలుగా దగ్గు, తుమ్ము వస్తే కర్చీఫ్ అడ్డు పెట్టుకోవాలని సూచించారు. జలుబు, జ్వరం వంటివి ఉంటే మెడిసిన్ తీసుకోవాలన్నారు.

# 13 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

15 వరకు ఆస్ట్రేలియాలో.. క్రీడలకు ప్రోత్సాహం,

శిక్షణపై అధ్యయనం చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

19 నుంచి 21 వరకు

సింగపూర్‌లో పర్యాటక అభివృద్ధిపై పరిశీలన

21 నుంచి 23 వరకు దావోస్‌లో..

వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొననున్న రేవంత్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 13 నుంచి విదేశాల్లో పర్యటించనున్నారు. 13న ఆస్ట్రేలియా వెళ్లనున్న ఆయన.. అక్కడ క్వీన్స్‌ల్యాండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శిస్తారు. అక్కడ క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. 15న సీఎం రాష్ట్రానికి తిరిగి రానున్నారు. మళ్లీ ఈ నెల 19 నుంచి 21 వరకు సింగపూర్‌లో పర్యటించనున్నారు. తెలంగాణలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొత్త పర్యాటక పాలసీని ప్రకటించిన నేపథ్యంలో... సింగపూర్‌లో పర్యాటకాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తారు. ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకోవడానికి సింగపూర్ ఎలాంటి సౌకర్యాలను కల్పిస్తోందన్న అంశాన్ని అధ్యయనం చేస్తారు. అనంతరం ఈ నెల 21 నుంచి 23 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటించి వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొంటారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటారు. దావోస్ పర్యటనకు సీఎంతో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు.



# రైతు భరోసా కోసం రైతులు అడుక్కోవాలా?: కేటీఆర్

హైదరాబాద్: రైతు భరోసాకు మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలని అంటున్నారు.. రైతు భరోసా కోసం రైతులు అడుక్కోవాలా? అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రైతు భరోసా కింద రైతులకు ఇవ్వలేదు.. రైతు యాచించాలని ఈ ప్రభుత్వం కోరుకుంటోందంటూ ధ్వజమెత్తారు. మొన్నటి వరకు కుల గణన డ్రామా చేశారని దుయ్యబట్టారు. "ఊరూరా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ పత్రం ఇవ్వాలి. ఏ ఊళ్లో ఎంత రుణమాఫీ చేశారో లిస్ట్ బయటపెట్టాలి. ఏ ఊళ్లో ఎంతమందికి బోనస్ ఇచ్చారో డిక్లరేషన్ ఇవ్వాలి. ఏ ఊళ్లో రైతు కూలీలకు ఎంత బాకీ పడ్డావో ఆ లిస్ట్ కూడా బయటపెట్టాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కుక్కను చంపే ముందు పిచ్చిదని ముద్ర వేయాలని.. రైతు బంధు పథకాన్ని కూడా బొందపెట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోందంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారు. రూ.22 వేల కోట్లు ఎక్కడ దారి మళ్లాయో లిస్ట్ బయటపెట్టాలి. ఈ ప్రభుత్వం పచ్చి దొంగ మాటలు మాట్లాడుతోంది. ఈ ప్రభుత్వాన్ని రైతులు నిలదీయాలి. ప్రమాణ పత్రం ఎందుకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడగండి. ..ఒక్కొక్క రైతుకు, ఒక్కొక్క ఎకరానికి ప్రభుత్వం బాకీ పడ్డ మొత్తం 17,500, ఊరూరా పోస్టర్లు వేసి మరీ రైతులకు తెలిసేలా చేస్తాం. రైతు బంధును లేకుండా చేయాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ చేస్తున్నారు. రైతులను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు అడుక్కుంటారా అని వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వ ధోరణి ఆలోచన చాలా దారుణంగా ఉంది" అని కేటీఆర్ నిలదీశారు.

రైతులను చైతన్య పరుస్తాం. ఈ ప్రభుత్వం మెడలు వంచుతాం. వరుసగా 11 సార్లు రైతులకు సమయానికి రైతు భరోసా కేసీఆర్ ప్రభుత్వం వేసింది. రూ.73 వేల కోట్లు రైతు భరోసా కింద రైతులకు నేరుగా వేశాము. ఈ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా రైతు భరోసా కింద వేయలేదు. కాంగ్రెస్ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరుతొ బిల్డప్ ఇచ్చింది. వరంగల్ రైతు డిక్లరేషన్ ఏమైంది? వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్. ప్రజా పాలన కింద కోటి ఆరు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆ డిటైల్స్ అన్ని ప్రభుత్వం దగ్గర వున్నా.. మళ్లీ ప్రమాణ పత్రాలు ఎందుకు?? రైతులు ఏ పంట వేసారో అని ప్రమాణ పత్రం ఇవ్వాలని ఈ ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరతీసింది.. ప్రమాణ పత్రాలు ఎవ్వరూ ఇవ్వాలి .. ఈ ప్రభుత్వం ప్రమాణ పత్రాలు ఇవ్వాలి. కౌలు రైతులకు , భూ రైతులకు రైతు భరోసా ఎలా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలి. 22 వేల కోట్లు దుర్వినియోగం అని దొంగ మాటలు ఈ ప్రభుత్వం మాట్లాడుతుంది. 22 వేల కోట్ల నిధులు ఎక్కడికి వెళ్ళాయో ఈ ప్రభత్వం చెప్పాలి.. చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా ??" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-రేసింగ్ కేసును ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ లిమిటెడ్ మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటు చేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా, ఒప్పందంలో చోటు చేసుకున్న పలు కీలక ఉల్లంఘనలు ఉన్నట్టు ఏసీబీ భావిస్తోంది. వీటి ఆధారంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది.

## రాబడి సరిపోవడం లేదు: సీఎం రేవంత్

పెరుగుతుంది తప్ప పరిష్కారం కాదని గుర్తించాలన్నారు.

**ఆర్ఆర్ఆర్ కోసం భూసేకరణ వేగవంతం చేయాలి: రేవంత్**

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆర్ఆర్ఆర్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ప్రాజెక్టులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రీజినల్ రింగ్ రోడ్డుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నాగపూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి రాష్ట్రంలో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతి లోగా పూర్తి చేయాలన్నారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అటవీ శాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సమన్వయం కోసం ఈ రెండు శాఖల నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించాలన్నారు. ఈ రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణలోని ప్రతి మండల కేంద్రం నుంచి ఆ మండలంలోని గ్రామాలకు బీటీ రోడ్డు ఉండాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు డిజైన్ చేయాలన్నారు. ఈ రోడ్ల నిర్మాణాల కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు లేని గ్రామం ఉండవద్దన్నారు.

## అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా: కవిత


హైదరాబాద్: జనగణనలో భాగంగా కుల గణన చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇందిరాపార్క్ దగ్గర బీసీ మహా సభలో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో బీసీలకు న్యాయం జరగలేదు. మండల్ కమిషన్ రిపోర్ట్‌ను బీరువాలో పెట్టారు. మండల్ కమిషన్‌ను ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలి?. కాంగ్రెస్ పాలనలో ఎప్పుడూ బీసీలకు అన్యాయమే జరిగింది. అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా" అని కవిత సవాల్ విసిరారు. "దొంగ లెక్కలు, కాకి లెక్కలు కాకుండా వాస్తవ లెక్కలు తీయాలి. కులం ఆధారంగా రాజ్యాంగ నిర్మాతలు కొన్ని రక్షణలు కల్పించారు. బీసీల కోసం పని చేసిన వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ కూలగొట్టింది. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో బీసీలకు అన్యాయం జరిగింది. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ అన్నారు. 2011 కులగణన చేసిన నివేదికను అప్పటి యూపీఏ ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. ఆ తర్వాత వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా నివేదిక బయటపెట్టలేదు" అని కవిత చెప్పారు. "కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయి. కేవలం ప్రాంతీయ పార్టీలు మాత్రమే బీసీలకు న్యాయం చేశాయి. కేసీఆర్, ఎన్టీఆర్ వంటి ప్రాంతీయ పార్టీల నాయకులు మాత్రమే బీసీలకు న్యాయం చేశారు" అని కవిత అన్నారు.

## రైతుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించం

### ::: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: 'రైతుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించబోమని' కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హెచ్చరించారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'రుణ మాఫీ వచ్చే నాలుగేళ్లలో కూడా పూర్తిస్థాయిలో అమలు చేసే పరిస్థితి లేదు. 35 రోజుల క్రితం రుణమాఫీ చెక్కు ఇచ్చినా..ఇప్పటి వరకు రైతుల అకౌంట్లలో డబ్బులు జమకాలేదు. రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందింది. పండిన ప్రతి గింజకు కేంద్ర ప్రభుత్వమే డబ్బులు ఇస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది. ధాన్యం కొనుగోలు కోసం కేంద్ర ప్రభుత్వం 26 వేల కోట్లు ఖర్చుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికార యంత్రాంగంపై పట్టు లేదా ? రైతులంటే పట్టింపు లేదా ? ఎందుకు ధాన్యం కొనుగోలు చేయలేకపోతుంది ?. రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. పత్తి, వరి పంటలను కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ భారం అంతా కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది. రైతులపై భారం పడకుండా రైతు పక్షపాతిగా మోదీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది' అని అన్నారు.

## నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ



ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

## ప్రముఖ శ్రీ అన్నమయ్య కన్సల్టెన్సీ చైర్మన్ ఆరామాటి జంగం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం , సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మద్దిరేవుల రామాంజనేయులు



రాయచోటి - జనసముద్రం డైలీ న్యూస్ జనవరి, 3 రాయచోటి పట్టణంలో మదనపల్లి రోడ్డులో ప్రముఖ శ్రీ అన్నమయ్య కన్సల్టెన్సీ చైర్మన్ ఆరామాటి జంగం రెడ్డిని నూతన శుభాకాంక్షలు తెలియజేశారు .జంగం రెడ్డి మాట్లాడుతూ అభిమానులకు, ఎల్లప్పుడూ తోడుంటూ , ఏ సమస్య వచ్చినా నేను ఉంటాను అంటూ భరోసా ఇచ్చిన, జంగం రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేసిన మద్దిరేవుల రామాంజ నేయులు ఈ కార్యక్రమంలోఆయన అభిమానులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కమిషనర్ వేణుబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దళిత ప్రజా సంఘాల నాయకులు

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 3.

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబును గురువారం దళిత ప్రజాసంఘాల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మాచర్ల పట్టణానికి మున్సిపల్ కమిషనర్ గా వేణుబాబు ఉండటం గర్వంగా ఉందని, మాచర్ల పట్టణ పరిధిలో ఉత్తమమైన సేవలను అందించి ప్రజల యొక్క మన్ననలు పొందాలని, మునిసిపల్ ఆఫీస్ కు వచ్చే ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, మాచర్ల పట్టణాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని, మాచర్ల పట్టణంలో అవసరమైన చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పలు సమస్యలను కమిషనర్ వేణుబాబు దృష్టికి తీసుకువచ్చారు. కమీషనర్ కి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడీ ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, ఎం సి పి ఐ యు డివిజన కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు, జగ్జీవన్ రావ్ సంక్షేమ సంఘం మాజీ మాచర్ల టౌన్ అధ్యక్షులు కందుల రవికుమార్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి గురజాల అప్పారావు తదితరులు ఉన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పేరుపోగు జార్జి






జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 3.

విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి భారత దేశంలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించి స్త్రీ మరియు వెనుకబడిన వర్గాల వారికి విద్యా అవకాశాలు కల్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు "అమ్మ సావిత్రిబాయి పూలే" అని దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి అన్నారు. ఈసందర్భంగా ఆయన ఆమెకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శం : రొండి ఆంజినేయులు





జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 3.

స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గలమెత్తిన ఉద్యమ కారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని వెల్దుర్తి మండల యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజనేయులు అన్నారు. కుల వ్యవస్థ కు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శం అన్నారు.



## జనసముద్రంన్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన వెల్దుర్తి ఎస్టీ సెల్ అధ్యక్షులు

జనసముద్రంన్యూస్, జనవరి 3.జనసముద్రంన్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ తన చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుడివాడలో భూ సమస్యలను పరిష్కరించాలి:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.03.

రీజనల్ రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే..గుడివాడలో అనాధీనం మరియు ఇతర భూ సమస్యలను మంత్రి సత్యప్రసాద్..తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాము గుడివాడ నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు.మంగళగిరి ఏపీ ఐఐసి టవర్స్ సీసీఎల్ఏ ఆఫీస్ ఫస్ట్ ఫ్లోర్ నందు రెవెన్యూ శాఖ మంత్రి అనగానసత్య ప్రసాద్ నేతృత్వంలో శుక్రవారం ఉదయం జరిగిన జోన్ టూ రెవెన్యూ రివ్యూ మీటింగ్లో పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గం పరిధిలో భూ సమస్యలను మంత్రి సత్య ప్రసాద్...రెవెన్యూ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకెళ్లారు. నందివాడ మండలంలో భూ సమస్యలను సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే రాము వివరించారు.సమావేశం అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ..నందివాడ మండలంలోని పలు గ్రామాల్లో అనాధీనం భూ సమస్యలను పరిష్కరించాలని మంత్రి సత్య ప్రసాద్ కు విజ్ఞప్తి చేశానన్నారు. నందివాడ మండలంలో సర్వే సబ్ డివిజన్ సరిగ్గా జరగకపోవడంతో భూములు విక్రయించాలన్న, రుణం పొందాలన్నా ప్రజలు,రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వివరించి.. సక్రమంగా సబ్ డివిజన్ సర్వే నిర్వహించాలని కోరినట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు.గుడివాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించి... ఆక్రమణదారుల అధీనంలో ఉన్న భూములను దేవదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని కోరినట్లు చెప్పారు.అదేవిధంగా గుడివాడ పట్టణంలో వందేళ్ల క్రితం నిర్మించి శిథిలావస్థలో ఉన్న ఆర్డీవో, తాసిల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని మంత్రి సత్యప్రసాద్ కు విజ్ఞప్తి చేశామని ఎమ్మెల్యే రాము తెలిపారు. తాను చేసిన విజ్ఞప్తులపై మంత్రి సత్య ప్రసాద్, సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాము తెలియచేశారు.ఈ సమావేశంలో ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు కొలక పూడి శ్రీనివాస్, వసంత కృష్ణ ప్రసాద్ ,కామినేని శ్రీనివాస్, బోండా ఉమా,ఎమ్మెల్సీ రామరాజు, రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోదియా, సీసీఎల్ఎ జయలక్ష్మి పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి: టిడిపి నేత తులసి బాబు





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.03.

దివ్యాంగులకు రూ.67,07,400 విలువచేసే ఉపకరణాలు పంపిణీ...గుడివాడ రూరల్ దివ్యాంగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం డైరెక్టర్ కామేపల్లి తులసిబాబు అన్నారు. ఎంపీ బాలసౌరి లిఖితపూర్వ విజ్ఞప్తుల మేరకు గుడివాడ నియోజకవర్గంలోని 300మంది దివ్యాంగులకు.... ఉపకరణాలు పంపిణీ కేంద్ర ప్రభుత్వ కృతిమ అవయవాల తయారి సంస్థ (ఆలింకో) సౌజన్యంతో.... మంజూరైన రూ.67,07,400 విలువచేసే ఉపకరణాలను గుడివాడ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిర్వహించిన సామాజిక అధికారిత శివిర్ కార్యక్రమంలో టిడిపి నేత కామేపల్లి తులసి బాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి శనివారం మధ్యాహ్నం పంపిణీ చేశారు.కృష్ణాజిల్లా విభన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, కృతిమ అవయవాల తయారి సంస్థ (అలింకో) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో.. (82) మందికి రూ.48,38,000/- విలువ చేసే బ్యాటరీతో నడిచే మూడు చక్రముల బండ్లు, (64) మందికి రూ.6,40,000/- విలువ చేసే మూడు చక్రముల సైకిళ్ళు, (38) మందికి రూ.3,19,200 విలువ చేసే వీల్ చైర్లు, (13) మందికి రూ.25,800 విలువ చేసే చంక కర్రలు, (71) మందికి రూ.4,54,400 విలువ చేసే వినికిడి యంత్రములు, (25) మందికి రూ.3,65,000 విలువ చేసే కృత్రిమ అవయవాలు, (11) మందికి రూ.65,000 విలువ చేసే ఇతరములు వెరసి మొత్తం (300) మందికి రూ.67,07,400 విలువ చేసి ఉపకరణాలను అందజేశారు..ఈ సందర్భంగా జరిగిన సభలో తులసి బాబు మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని వికలాంగులకు చేయూతనిచ్చేలా ఉపకరణాల పంపిణీకి ఎంపీ బాలసౌరి చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రభుత్వ సమావేశాల్లో పాల్గొనడం వల్ల ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోయారని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో వికలాంగుల సంక్షేమానికి ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని.. రానున్న ప్రభుత్వ పథకాలు ద్వారా అందించే రుణాల్లో వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు.ఎంపీ బాలసౌరి విజ్ఞప్తుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉపకరణాల కంపెనీ కార్యక్రమం జరుగుతుందని... ఈ కార్యక్రమానికి హిందుస్థాన్ ఏరోనాటికల్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో సహకరించినట్లు అలింకో ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు పంద్రాజు సాంబయ్య, అలింకో సీనియర్ అధికారి రవిశంకర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు, తదితరులు పాల్గొన్నారు.




## పల్నాడు ప్రజానాడి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన బాబీ

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 3.

మాచర్ల పట్టణంలోని శ్రీ రామాంజనేయ ఫిల్లింగ్ స్టేషన్, జీవి గ్రాండ్ అధినేత, గుంటుపల్లి గాంధీ కి అత్యంత సన్నిహితులు బాబీ చేతుల మీదుగా, పల్నాడు ప్రజానాడి న్యూస్ ఛానల్, 2025 నూతన క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛానల్ ఎండి బి. శ్రీనివాస్, పత్తిపాటి నాగేంద్ర పాల్గొన్నారు.




## జన కూడలి వద్ద సి సి కెమెరాలు తప్పనిసరి. సిఐ ప్రభాకర్ రావు.

జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 4.

జన కూడలి ఎక్కువగా ఉండే రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా వ్యాపారస్తులు, సీసీ కెమెరాలు ఉంచాలని మాచర్ల టౌన్ సిఐ ప్రభాకర్ రావు , పట్టణ ఎస్ఐ సంధ్యారాణి తెలియజేశారు. దీనిలో భాగంగా బస్టాండ్ సెంటర్ ,ఆటో స్టాండ్, టీ స్టాల్ వద్ద గల వ్యాపారస్తు లకు సీసీ కెమెరాల ఆవశ్యకతను గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భం గా మాచర్ల టౌన్ సిఐ ప్రభాకర్ రావు , టౌన్ ఎస్ఐ సంధ్యారాణి మాట్లాడుతూ బస్టాండ్ సెంటర్, ఆటో స్టాండ్, టీ స్టాల్ జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలని, అటువంటి ప్రదేశాల లో ఎటువంటి అసంఘటిత కార్యకలాపాలకు తావు లేకుండా ఉండడానికి సీసీ కెమె రాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ఏవైనా గొడవలు అల్లర్లు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను సులువుగా గుర్తించడానికి కెమెరాలు ఉపయోగపడతాయని అందుకే వ్యాపారస్తులు తప్పనిసరిగా తమ వ్యాపార దుకాణాల ముందు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలా చేయని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన జర్పుల లక్ష్మి-తిరుపతి



జనసముద్రం జనవరి 03: డిండి :-సావిత్రిభాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల నల్లగొండ జిల్లా డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహోనీయులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఆ మహోనీయురాలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమని,దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి మరియు దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## అత్యంత వైభవంగా శంఖములతో శోభయాత్ర.

జనసముద్రం న్యూస్ మాచర్ల, జనవరి 03.

ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం 108 మంది మహిళలుతోఅత్యంత వైభవంగా శంఖములతో శోభయాత్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వేంచేసిఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా నిత్యం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీమాన్ కొండవీటి రాఘవచార్యులు భక్త బృందం, అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతికుంజ్-హరిద్వార్ మాచర్లశాఖ ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయం నుండి పాత ఊరు మీదుగా ప్రధాన రహదారి లో శంఖములతో శోభయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొండవీటి రాఘవాచార్యులు మాట్లాడుతూ శనివారం పుష్యమాస శుద్ధ పంచమి శతభిష నక్షత్రాన్ని పురస్కరించుకుని అష్టోత్తర శత శంఖాభిషేకం, ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో అమ్మవారి ఆలయ అధ్యక్షులు భవనాసివెంకటేశ్వర్లు, శోభ యాత్ర నిర్వాకులు కాలంగి నాగేశ్వరరావు, సోమిశెట్టి రామకృష్ణ, బచ్చు నాగరాజు, బచ్చు శ్రీనివాసరావు, కండే శివ పార్వతి, ఓబులశెట్టి హనుమంతరావు, చిన్ని సత్యనారాయణ, మండవశివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పూల తోటను మీరే ధ్వంసం చేసుకుని మాపై నిందలా:- పంగులూరి.అంజయ్య, గోళ్ల సురేష్ యాదవ్

### అబద్ధపు ప్రచారాలు మానుకోండి... లేకుంటే మీకు శిక్ష తప్పదు



జనసముద్రం న్యూస్ కారంపూడి జనవరి 3.కారంపూడి మండల వైసీపీ మహిళా కన్వీనర్ మేకపోత వెంకటరమణ మహిళ చిన్న కొదమగుండ్ల లో నాగులేరు వాగుకు చెందిన ఎకరా భూమిని వైసీపీ ప్రభుత్వంలో ఆక్రమించి.. బంతి తోట సాగు చేసుకుంటూ.. పంచాయతీకి సంబంధించిన బోర్ ను వాడుకుంటూ. ఇటీవల పంచాయతీ బోర్ చెడిపోవడంతో.. బంతి తోటకి నీరు లేకపోవడంతో.. ఆమె అర్ధరాత్రి బంతి తోటను ధ్వంసం చేసుకొని టిడిపి నేతలపై నిందల వేయటం సరికాదని పంగులూరి.అంజయ్య , గోళ్ళ సురేష్ యాదవ్ అన్నారు. స్థానిక కారంపూడి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వైసిపి మహిళ కన్వీనర్ కూటమి ప్రభుత్వంలో కూడా.. వారి కుటుంబంలో డ్వాక్రా యానిమేటరీగా పనిచేస్తున్నారనే దానికి కూటమి ప్రభుత్వం నిదర్శనమని వారు అన్నారు. గత వైసిపి హేయంలో.. వైసిపి పార్టీకి చెందిన వారే పనిచేసేవారు.. కూటమి ప్రభుత్వంలో వైసిపి వారు కూడా ఇప్పటికీ పనిచేస్తున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాకు నేర్పిన నీతి అని అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే.. ఓర్వలేక వైసిపి నేతలు కావాలని టిడిపి నేతలపై అబద్ధ ప్రచారాలు మొదలుపెట్టారని వారు అన్నారు. ఇప్పటికైనా వైసిపి నేతలు అబద్ధ ప్రచారాలను మానుకోవాలని టిడిపి నేత పంగులూరి. అంజయ్య వైసిపి నేతలకు హెచ్చరించారు. గత వైసిపి హయంలో మాచర్ల నియోజకవర్గంలో అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేశారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మాచర్ల నియోజకవర్గం లో వైసిపి నేతలు తిరుగుతున్నారంటే.. శాసనసభ్యులు పెట్టిన బిక్ష అంటూ తెలిపారు. ఇప్పటికైనా కొన్ని పత్రికలు వాస్తవాలు తెలుసుకొని.. వార్తల ప్రచురించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగుల నాయక్, నాగవరపు రాముడు, తుపాకులు రత్తయ్య, కాల్వ పేరయ్య, సుభాని, తదితరులు పాల్గొన్నారు..

## దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి "సావిత్రిబాయి పూలే 194వ జయంతి"

జనసముద్రంన్యూస్, దుర్గి, పల్నాడు జిల్లా, జనవరి 3.03/01/2025 శుక్రవారం పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ధర్మవరం గ్రామం కాలనీలో భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు చదువుల తల్లి,సంఘ సంస్కర్త, కవయిత్రి, సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. సావిత్రిబాయి పూలే భారతదేశంలోని మహిళల హక్కుల కోసం, స్త్రీల అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సంఘసంస్కర్త. ఈమె మహాత్మ జ్యోతిరావు పూలే భార్య, తన భర్త ఐన మహాత్మ జ్యోతిరావుపూలేతో కలిసి మొట్టమొదటిసారిగా పూణేలో 1848వ సంవత్సరంలో బాలికల చదువుల కోసం తొలి పాఠశాలను ప్రారంభించారు. సమాజంలోని ఎన్నో అవమానాలను, ఒడిదుడు కులను ఎదుర్కొని, సమాజ శ్రేయస్సు కొరకు తమ జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి అని, నేడు మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపారపరంగా, మేధావులుగా, ఉపాధ్యాయురాలుగా, అధికారులు గా,సైంటిస్టులుగా మొదలైన ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందుటకు ఆమె చేసిన కృషే నని, దళితబహుజనఫ్రంట్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదనరావు అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట క్రిష్టమ్మ, హేమాకాంత్, దార ఇస్సాకు, కూడల మంత్రాల పున్నయ్య, కె. కోటయ్య, కె. ఆదినారాయణ మొదలైన వారు పాల్గొన్నారు.





## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సన్మానం

### (కరస్పాండెంట్ యువరాజ్ ఆధ్వర్యంలో)

కాశీ నగరం, అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ జనవరి :03రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులు వారి పల్లి మండలంలోనిశ్రీ రిషి ఈ ఎం యు పి స్కూల్ ఓబులవారిపల్లె తొలి మహిళ ఉపాధ్యాయురాల సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని సీనియర్ ఉపాధ్యాయురాలు హెచ్ ఎం దామోదరవల్లి కి సన్మానం చేయడం జరిగినది ఈ సందర్భంగా కరస్పాండెంట్ యువరాజ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించినది ఆమె భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయురాని రచయిత్రి ఆమె నిన్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య కుల మత బేధాలుకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన ఆమె భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రజలకు ముఖ్యంగా స్త్రీ విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురానిగా హెచ్ ఎం దామోదరవల్లి ఉపాధ్యాయురాల్లో అందరూ కలిసి ఘనముగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది





## ఎంపీడీవో. ని ఈఓ. గోపాల్ ని కలిసిన పామిడి జనసేన పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ జనవరి 03 ( పామిడి )

పామిడి మండల జనసేన పార్టీ తరపున పామిడి మండల ఎంపీడీవో తేజోష్ణ ని మరియు పామిడి పంచాయతీ ఈవో గోపాల్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధికారులతో పామిడి పట్టణంలో మరియు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో జనసేన పార్టీ తరఫున మా వంతు పాలుపంచుకుంటూ అభివృద్ధికి సహకరిస్తామని, ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా మీ వంతు పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధిలో ఎలాంటి వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామిడి మండల అధ్యక్షులు ధనుంజయ, మండల నాయకులు వేణుగోపాల్, జగదీష్, శ్రీనివాసులు పెన్నా ఓబులేసు లాలూ స్వామి సిద్దయ్య మురళి మరియు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.








## రాష్ట్ర హాకీ జట్టుకు హుజూరాబాద్ వాసుల ప్రాతినిధ్యం

జనసముద్రం న్యూస్:(జనవరి 03) హుజూరాబాద్ ప్రతినిధి.ఈనెల 2 నుంచి 7 వరకు మధ్యప్రదేశ్... భోపాల్లో రాష్ట్రాలలో జరుగనున్న ఎస్టీఎఫ్ అండర్- 14 బాలుర హాకీ జట్టుకు హుజూరాబాద్ వాసులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పట్టణంలోని మారుతీ నగర్ కి చెందిన మోటపోతుల విక్రమ్ జట్టు మేనేజర్ గా,సాధుల శ్యామ్ సుందర్ కోచ్ గా,వేముల రవికుమార్ డిపార్ట్మెంట్ హెడ్ గా వ్యవహరిస్తున్నారు.కాగా వీరి ఎంపిక పట్ల హుజూరాబాద్ హాకీ క్లబ్ సభ్యులు,స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రం పేరు దేశంలో మారుమోగేలా కృషి చేయాలని హాకీ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు.



## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.

జన సముద్రం న్యూస్ మాచర్ల జనవరి 3. మాచర్ల పట్టణంలో ఓబీసీ రాష్ట్ర మహిళ కార్యదర్శి గంజర్ల లక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఓబీసీ రాష్ట్ర మహిళా కార్యదర్శి గంజర్ల లక్ష్మీ మాట్లాడుతూ 194 ఏళ్ళ క్రితం విద్యా విప్లవ క్రాంతి గా సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం వేసిన పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణం అని ఆమె అన్నారు. కుల మతాల పేరుతో తరతరాలుగా అనిచివేతకు గురైన బడుగు బలహీన జాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం భారతదేశంలో మహిళల విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలకు చదువుకునేందుకు మొదటిసారిగా మహిళ పాఠశాలలను ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్యవివాహాలు మూఢనమ్మకాలను నిర్మూలించడానికి వితంతు పునర్వివాహం కోసం సావిత్రిబాయి పూలే శ్రమించారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుశీల , పోతులూరి పిచ్చయ్య, పిట్ల శివకుమారి, భీమవరపు శ్రీనివాసరావు ,షేక్ ముంతాజ్ బేగం, మాచర్ల నియోజకవర్గం అధ్యక్షుడు గాడిపత్రి శ్రీదేవి, నాగమ్మ, పిట్ల లక్ష్మీ దుర్గ పాల్గొన్నారు.



## లక్కిరెడ్డిపల్లి ఎంఈఓ ఆఫీస్ లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం

లక్కిడి పల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మండల విద్యాశాఖ కార్యాలయము లక్కిరెడ్డిపల్లి మండలం నందు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె జీవితం గురించి తెలియజేయడం జరిగింది. 1831 జనవరి మూడో తారీఖున మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించింది. 18 40 లో జ్యోతిరావు పూలే గారి తో వివాహం జరిగింది. ఆ తరువాత 1848లో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. మొట్టమొదటిగా భారతదేశంలో మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రపుటల్లో నిలిచిపోయింది అని మండల విద్యాశాఖ అధికారి1 ఎం చక్రి నాయక్ మరియు ఎంఈఓ 2 ఎల్ వెంకటసుబ్బయ్య, తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్ కంప్యూటర్ ఆపరేటర్ మల్లికార్జున ఎంఐఎస్ రామానుజులు సి ఆర్ పి లు చంద్రకళ సుహాసిని రామ్మోహన తదితరులు పాల్గొన్నారు



## మద్ది రేవుల నెహ్రూ నగర్ లో ప్రభుత్వ రేషన్ చౌక దుకాణం ప్రారంభం

ముఖ్య అతిథులుగా యనమల మదన్మోహన్ మరియు బాబుల్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిలేవుల గ్రామం నెహ్రూ నగర్ లో గురువారం ఉదయం 8 గంటలకు ప్రభుత్వ రేషన్ చౌక దుకాణం ను యనమల మదన్మోహన్, బాబుల్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు కట్టవ మీద ఆంజనేయులకు డీలర్షిప్ ప్రభుత్వం ఇవ్వడంతో బేస్తవారం ఉదయాన్నే ఊరి ప్రజలందరినీ పిలిచి బియ్యం చక్కెర, కంది బేడలు సరఫరా చేయడం జరిగింది కట్టమీద ఆంజనేయులు యనమల మదన్మోహన్ బాబుల్ రెడ్డి ఇద్దరు పిలిచి శాలువా కప్పి దండ లు వేసి వారిరువురు చేత రిబ్బన్ కటింగ్ చేయించాడు అక్కడికి వచ్చినటువంటి టిడిపి కార్యకర్తలకు, రేషన్ కొచ్చిన ప్రజలకు తేనీరు, స్వీట్లు పంచిపెట్టాడు మదన్ మోహన్ మాట్లాడుతూ ఈ డీలర్ షిప్ పరిధిలో ఉన్న ఊరి వారందరూ ఇక్కడికి వచ్చి నెలనెలా తీసుకోవాలని తెలియజేశాడు ఎటువంటి అవకతవకలు లేకుండా నడపాలని ఆంజ నేయులుకు సూచించాడు ఈ కార్యక్రమంలో మదన్ మోహన్, బాబుల్ రెడ్డి, వీఆర్వో కృష్ణ, కావలి ఆంజనేయులు, భాస్కర్ రాజు, ఓబులేసు, వట్టికాల రమణ, రవి, గంటా వెంకటకృష్ణ, జానకి చిన్న చంద్రయ్య, వివేకానంద రెడ్డి, జానకి రమణయ్య, గంటా సుదర్శన్, నాగ సాయి, గణేష్, బాలు, ఆవుల ఆంజనేయులు, కావలి కిషోర్, ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## జనసముద్రంన్యూస్ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి


జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 3.

జనసముద్రంన్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల ఎస్ఐ సమందర్ వలి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసముద్రంన్యూస్ దినపత్రిక రిపోర్టర్ బి.హనుమంతరావు పాల్గొన్నారు



## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ జనవరి 3:-రాయచోటి మండలం, కాటిమాయ కుంట గ్రామం, రెడ్డివారిపల్లి లో నీటి సమస్య పరిష్కారానికి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు శుక్రవారం నూతన బోర్ ను కొబ్బ రికాయ కొట్టి ప్రారంభించారు..ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయ కులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాయచోటి నియోజకవర్గం లో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్య చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో నియోజ కవర్గంలోని ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి మోటార్ లు బిగించి గ్రామా లకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజ కవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండ భాస్కర్ రెడ్డి మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కి శుభాకాంక్షలు


మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 03: ప్రతినిధి

నూతన సంవత్సరం సందర్భంగా నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని వాయుపురి కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు టి జె రెడ్డి, శ్రీనివాస్ లు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ప్రజలందరు సంతోషంగా ఉండాలన్నారు. కాలనీ ప్రజలకి ఎప్పుడు అందుబాటులో ఉంటూ, తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె చెన్నారెడ్డి, యాది, మధు, కృష్ణ, రఘవన్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

అశ్వారావుపేట, జన సముద్రం న్యూస్ : సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రింగ్ రోడ్ సెంటర్లోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు ఫకీరయ్య, ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, అంకోలు శ్రీనివాసరావు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, కైలా శ్రీరాములు, తాడేపల్లి రవి, దేవరకొండ త్రినాథ్, కట్ట శ్రీనివాసరావు, చిక్కం గోపాలకృష్ణ, పసుపులేటి రామస్వామి నాయుడు, ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, కొల్లు రమేష్ నాయుడు, తోట దుర్గారావు, వాసా ఏసుబాబు, లక్కినేని నరేంద్రబాబు, సాద్విక్ పాల్గొన్నారు.



## నృసింహావతారంలో దర్శనం ఇచ్చిన భద్రాద్రి జానకీ రాముడు.

జన సముద్రంజనవరి3 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

దివ్య క్షేత్రం భద్రాద్రిలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నృసింహావతార%శీ%లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దుష్టులను శిక్షించి పరమ భక్తుడైన భక్త ప్రహ్లాదుని రక్షించిన నరసింహ స్వామి వారిని దర్శించుకున్నభక్తులు ప్రజలను ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండేలా ఆశీర్వదించమని కోరుతూ జైలక్ష్మీనరసింహస్వామి వారికిజై జై శ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్అంటూ పెద్ద పెట్టున స్వామివారిని వేడుకున్నారు.




## రాచకొండ కమిషనరేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ భద్రత వార్షికోత్సవా లు జాతీయ రహదారి భద్రత ట్రాఫిక్ అవగాహన.

జనసముద్రం జిల్లా ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆలేరు పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్, ఆలైర్, జే ఎం జె హైస్కూల్, ఆలేరు, విద్యార్థులకు అవగాహన కొరకు కార్యక్రమం నిర్వహించారు గ్రామపంచాయతీలో యువతి యువకులకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విజ్ఞాన్ హైస్కూల్, వంగపల్లి మరియు ఇతర ఆటో డ్రైవర్లలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం దృష్ట్యా. ఆర్.అర్జున్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై పి ఎస్ నర్సింహారావు, ఏఎస్ఐ పి సోమనాథం మరియు వి రవి కుమార్, బి శంకర్, ఆర్ నరసింహయొక్క ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, రాచకొండ కమిషనరేట్ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు .

# సావిత్రి బాయి పూలే గొప్ప సంఘసంస్కర్త. అఫ్జల్ ఖాన్.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 03: ప్రతినిధి సావిత్రి బాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని అఫ్జల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం శామీర్ పేట్ లో సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు సావిత్రి బాయి పూలే తన భర్త జ్యోతి రావు పూలే తో కలిసి సమాజ సేవ లో చురుగ్గా పాల్గొన్నారని, ముఖ్యంగా మహిళల విద్యా వ్యాప్తి కి విశేష కృషి చేశారని అన్నారు. ఈ క్రమంలో సమాజం లో ని కొన్ని వర్గాల నుంచి ఎన్నో అవరోధాలు, కష్టాలు ఎదురయ్యాయని అయినా ధైర్యంగా ముందుకు వచ్చి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసి సాఫల్యం పొందారని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. దీని మూలంగానే ఆమె జయంతి రోజున జాతీయ మహిళా ఉపాద్యాయ దినంగా పాటిస్తున్నారని అఫ్జల్ ఖాన్ అన్నారు. సమాజం లో ని ప్రతి ఒక్కరు వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు వంగ వెంకట్ రెడ్డి, ఉపాద్యాయులు పి నర్సింహా రెడ్డి, శశికాంత్ యాదవ్, బోయిని బాల్ రామ్, రాంబాబు, రాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ దేశంలో ఉండే ప్రతి ఆడపిల్ల జీవితాన్ని విద్యుతో వెలిగించింది సావిత్రిబాయి పూలే

**భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా హక్కులకై పోరాడుదాం**

**-ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు**



యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మండలంలోని చీమల కొండూరు,ముస్త్యాలపల్లి,ముత్తిరెడ్డి గూడెం గ్రామాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించిన అనంతరం ఆయా గ్రామాలలో సభా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పాల్గొని మాట్లాడుతూ అమ్మ నాన్న జన్మనిస్తే ఈ దేశంలో ఉండే ప్రతి ఆడపిల్ల జీవితాన్ని విద్యతో వెలిగించింది సావిత్రిబాయి పూలేనని, అణగారిన వర్గాల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించి ఈ దేశ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధార పోసిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలపై జరుతున్న దాడులకు,హత్యలకు,అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళల హక్కులకై ఐక్యంగా పోరాడుదామని కొండమడుగు నాగమణి పిలుపునిచ్చినారు. పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసునని నాగమణి ఆవేదన వెలిబుచ్చారు.కానీ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి,స్త్రీల



విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు సావిత్రిబాయి పూలేనని అన్నారు.ఆనాడు కులానికి వ్యతిరేకంగా పితృస్వామ్య వ్యవస్థపై తమ కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి అన్నారు.తన యుక్తవయసులోనే శూద్రులకు,దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవతావాది సావిత్రిబాయి పూలే.స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కుని అందుకు అందరూ చదువుకోవాలని,అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలేనని అన్నారు. నాటి,నేటి సమాజంలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తి చాలా గొప్పదని 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి,ఉద్యమాలు కులం,వర్గం,లింగవివక్ష తోకముడవక తప్పలేదు.ఆమె స్ఫూర్తితోనే మన దేశంలో ఆడపిల్లలు అబ్బాయిలతో సమానంగా ఆధునిక విద్య చదువుతూ అన్నింట్లో ముందుండి పార్లమెంటులో,అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులుగా మగవారితో సమానంగా ఉద్యోగాలలో రాణిస్తూ ముందుకు పోతున్నారంటే అందుకు స్ఫూర్తి సావిత్రిబాయి పూలనే అన్నారు.నేడు దేశంలో మహిళల పైన రోజురోజుకు అనేక రకాలైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఈ ఈ దాడులకు వ్యతిరేకంగా నాటి నేటి స్ఫూర్తిదాత సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సంఘటితంగా,ఐక్యంగా ఉద్యమా లకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు కొండ హైమావతి,మండల కమిటీ సభ్యురాలు బోడ సరిత,పల్లెర్ల పద్మ ఆయా గ్రామాలకు సంబంధించిన పల్లెర్ల సోనీ,మంగళపల్లి సప్న,జిల్లా కవిత,పల్లెర్ల చంద్రమ్మ,బొజ్జ అలివేలు,గౌటి మంజుల,ఎడ్ల అండాలు,మాకొల్ల రజిత,ఎడ్ల ప్రవళిక,గోడ మాధవి,మమత,పల్లెర్ల రేణుక, సరూప ,శ్యామల ,విజయ, కృష్ణవేణి, నరసమ్మ, బాలమ్మ, నరసమ్మ, లావణ్య, చంద్రమ్మ, నరసమ్మ, అండాలు ,పోచమ్మ, కళమ్మ ,మాధవి ,లావణ్య ,ముత్తమ్మ, మమత, కృష్ణమ్మ ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు

**సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆశించదగ్గ విషయం**

**-సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని జగదేపూర్ చౌరస్తా వద్ద ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు.భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళ లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు.మహిళా ఉపాధ్యాయినిలకు సముచిత గౌరవం సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన తెలంగాణ సర్కార్.తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినిలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని,జనవరి 3న నిర్వహించే సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య,టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్,గౌరీ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల ఆదినారాయణ,



మాదాస్ గోవర్ధన్,భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ గంగా భవాని,రఘుబాబు,మండల కాంగ్రెస్ నాయకులు జిన్నా మల్లేష్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్,మైనారిటీ నాయకులు షేక్ షానూర్ బాబా,కిష్టయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## జ్యోతిరావు పూలే ప్రతిమని సావిత్రిబాయి పూలే 194 జయంతి ఘనంగా నివాళులు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,:సామాజిక సంఘసంస్కర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి సతీమణి,చదువుల తల్లి, సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని ఈరోజు భువనగిరి పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గారు పాల్గొని మాట్లాడుతూ.. మన దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం మనకు ఎంతో గర్వంగా ఉందని. అలాంటి మహనీయుల జయంతి కార్యక్రమాలను జరుపుకొని, వారి ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాలని.. మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకు వెళ్లాలని కార్యక్రమానికి వచ్చిన నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో.. బిసి సంఘం ప్రధాన కార్యదర్శి కాదురి ఆచ్చయ్య ,ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరు అశోక్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బోనగిరి నియోజకవర్గం బిసి సంఘం నాయకులు సాబన్ కార్ వెంకటేష్, యాదగిరిగుట్ట మండలం అధ్యక్షులు అశోక్ చారి, తుర్కపల్లి మండల అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ ,మున్సిపల్ కౌన్సిలర్ పంగి రెక్కల స్వామి, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, పిట్టల బాలరాజ్, కాలేరు వినోద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బీసీ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



## మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ( బి జె ఆర్ ) కాంగ్రెస్ నాయకులు.."

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :

బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పూల బొకేను అందించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను వారి వారి నివాసాల్లో కలిసి పూల బొక్కేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవా కార్యదర్శి, హేరేకార్ శ్రీనివాస్ చామల యువసేన జిల్లా అధ్యక్షులు, ఎండి ఖరీఫ్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు



## గజగట్లపల్లి లో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికా పై గ్రామ సభ

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 3 మెదక్ జిల్లా:

గజగట్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రవీణ్ గారి అధ్యక్షతన జరిగిన గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది అన్నారు, దీనిలో భాగంగా గ్రామ పంచాయతీ 2025-26 అంచనా బడ్జెట్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు, అదేవిదంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 95% పూర్తి అయిందని 5% మిగిలిన వారు శనివారం లోపల నమోదు చేసుకోగలరని పంచాయతీ కార్యదర్శి సంతోష్ తెలిపారు, గ్రామంలోని ఇతర గ్రామ సమస్యలపైన చర్చించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ గౌడ్ అంగన్వాడి టీచర్ వసంత, ఆశ వర్కర్ రాజమణి,CA శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ కి వినతి పత్రం అందజేసిన ఘట్కేసర్ కాంగ్రెస్ నేతలు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జనవరి.03)


జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్రో రైల్ ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి ఘట్కేసర్ ఓఆర్ఆర్ (బైపాస్) వరకు విస్తరణ గూర్చి టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కి ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తో కలిసి శుక్రవారం రోజున ఘట్కేసర్ లో వినతి పత్రం అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామి%శీ%ల్ల ముత్యాలు యాదవ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,మాజీ వార్డు సభ్యులు రహీం,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్ భాయ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,ఉపాధ్యక్షులు రఫీయుద్దీన్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్,సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం,సీనియర్ నాయకులు కె.నర్సింగ్ రావ్,మహబూబ్ భాయ్,బొక్క సత్తిరెడ్డి,నాయకులు కడపొల్ల రాజు పాల్గొన్నారు.




## జాతీయ రహదారి భద్రత ట్రాఫిక్ అవగాహన.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :ు

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రాచకొండ కమిషనరేట్ నిర్వహించే నేషనల్ హైవే రోడ్ సేఫ్టీ వార్షికోత్సవాలు ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు భద్రత కోసం వాహనాలు నెరవేటప్పుడు హెల్మెట్ ధరించాలి స్టేట్ బెల్ట్ పెట్టుకుని నడపాలి ఫోన్లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయకూడదు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనం నడపరాదు తెలిపారు రోడ్ సేఫ్టీ అథారిటీ ట్రాఫిక్ నిబంధనలు కాంక్షలు అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేశారు భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో టోల్ ఫ్రీ నల్గొండ ఎక్స్ రోడ్ యాదాద్రి ఎక్స్ రోడ్ చౌరస్తా బీబీనగర్ ఏం ఆస్పత్రికి ఉండమడుగు షాలిమార్ హోటల్ ఎక్స్ రోడ్ పలువురు చోట్ల వాహనదారులకులో నేషనల్ హైవే రోడ్ సేఫ్టీ సే అథారిటీ అవేర్నెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ నరసింహారావు ఏఎస్ఐపి సోమయ్య హెచ్ జి వి రవికుమార్ హెచ్ జి శంకర్ ఆర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి నియోజవర్గ అభివృద్ధి కి కృషి చేయ్యాలి

### - సీఎం గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కుంభం కాంగ్రెస్ మహిళ నాయకులు కీర్తి రెడ్డి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన కుంభం కీర్తి రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడు తు భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కీ కృషి చెయ్యాలి అని కోరారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి గారు మాట్లాడు తు అన్ని విధాలుగా భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కి కృషి చేస్తా అని హమి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కుంభం కీర్తి రెడ్డి భువనగిరి ప్రజలు పక్షన రేవంత్ రెడ్డి గారి కి కృతజ్ఞతలు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.

### పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస పటేల్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//జనవరి 3 హుజురాబాద్) భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవం హుజురాబాద్ లోని జ్యోతిరావు పూలే చౌరస్తా దగ్గర జ్యోతిరావు పూలే జయంతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులందరూ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ మరియు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాటి భారత దేశంలో ఉన్న సామాజిక రుగ్మతలను ఎదిరించి మహిళలకు విద్యా అవకాశాలు లేని రోజుల్లో సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకొని అణగారిన పేద



వర్గాల బాల బాలికలకు విద్యను అందించారు.పూలే దుంపతులు బాలికల కోసం విద్యాలయాలు, వృద్ధుల కోసం ఆశ్రమాలు నిర్మించి నేటి మహిళ లోకానికి ఆదర్శనీయంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. మహిళలు చదువు ద్వారానే చైతన్యవంతులు అవుతారని తద్వారా కుటుంబం మరి సమాజం అభివృద్ధి చెందుతుందని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగ గా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం లో 15 మంది మహిళా ఉపాధ్యాయులను, రాష్ట ,జాతీయ క్రీడల్లో మెడల్స్ సాధించిన బాలికలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల హెడ్ మాస్టర్ బొరగాల తిరుమల, హుజురాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్, వేముల పుష్పలత, సొల్లు సునీత, సొల్లు బాబు, చందుపట్ల జనార్దన్, కాజీపేట శ్రీనివాస్, ఎర్రబొజ్జు నారాయణ, సందేల వెంకన్న, వేల్పుల రత్నం, చందు, ఖలిక్ హుస్సేన్, రుద్రారపు రామచంద్రం, ఇమ్రాన్ , తిప్పారపు సంపత్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, జమదగ్ని, పాక సతీష్, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, తునికి వసంత్ , బొడ్డు ఐలయ్య, మార్థ రవీందర్ , అరికిల్ల ఐలయ్య, రేణిగుంట సందీప్ మరియు పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

### సావిత్రిబాయి పూలేకు జయంతి ఘన నివాళి

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 3: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడమండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అంబేద్కర సంఘం నాయకులు మంద మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త వలస సుభాష్ చంద్రబోస్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నివాళులర్పించారు. దేశంలో స్త్రీల విద్య కోసం పాటుపడిన మహనీయాలు చదువుతల్లి సావిత్రి బాయ్ పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. సమానత్వము సాధికారత కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావు రాలు అని వారన్నారు సత్యశోధన స్థాపించి సమ సమాజ స్థాపన కోసం సమానత్వ కోసం పాటుపడిన తల్లి సావిత్రిబాయి పూలే అని వారు పేర్కొన్నారు.మన దేశంలో నెలకొన్న అసమానతల కారణంగానే భారతదేశం వెనకబడి పోయిందని గుర్తించిన సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే దంపతులు కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం పాటుపడ్డారు.కొందరు స్వార్థపరుల తప్పుడు ఆలోచనల కారణంగానే ఈ దేశంలో కుల వ్యవస్థ నెలకొందని గుర్తించిన జ్యోతిబా సావిత్రిబాయి పూలే లు త్యాగనిరతితో కృషి చేసి కులవ్యవస్థ నిర్మూలనకు పాటు



పడ్డారు.సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తికి వారసులుగా నిలబడదాం వారి ఆశయ సాధన కోసం ముందుకు పోదాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టరేట్ వేల్పుల శంకర్ ఖమ్మం వెంకటేశం గోవింద్ సురేష్ వేల్పుల మహేష్ చింతకింది శంకర్ పిల్లి నరసయ్య యాద అశోక్ నరాల శ్రీకాంత్ రామకృష్ణ మెట్ల శంకర్ దప్పు దశరథం వేముల శ్రీనివాస్ ఎండి చాంద్ పాషా బుక్క ప్రకాష్ పోతరాజు జమున దప్పు భాగ్య మెట్ల భాగ్య మమత వనిత పోతరాజు ప్రకాష్ పెరిక భూపాల్ మెట్ల శ్రీనివాస్ ఘనంగా నిర్వహించడం జరిగింది తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరూపాయికె 5 లక్షల ఇన్సూరెన్స్

### - ఆకట్టుకుంటున్న ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ కొత్త పథకం

### - ఒక్క రూపాయితో 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భీమా పథకానికి శ్రీకారం

### - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులకు హామీ



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 3)

కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా పట్టభద్రులకు మాజీ మేయర్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ కొత్త పథకనీకి శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఒక్కరూపాయితో 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భీమా పథకాన్ని అమలు చేసి ప్రతి ఒక్క పట్టాభద్రునికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థులు పార్టీల హామీలకే పరిమితమైతే మాజీ మేయర్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ తనను గెలిపిస్తే ఒక్కరూపాయి కే 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ పథకాన్ని స్వయంగా కల్పిస్తానని హామీ ఇచ్చారు.ప్రైవేటు , ప్రభుత్వ రంగంలోని ఉద్యోగులకు నెలసరి వేతనాన్ని సక్రమంగా అందించేలా చూస్తానన్నారు. పట్టభద్రులకు అండగా నిలిచి వారి రక్షణ కల్పనకు తోడ్పడతానని అన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కీర్తి రెడ్డి బొకే ఇచ్చినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :హైదరాబాద్ బంజారాహిల్స్ వారి నివాసంలో భువనగిరి శాసన సభ్యులు ప్రియతమ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు కుంభం కీర్తి రెడ్డి మేడం ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి పూల బొకే తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి రేణుక ఎల్లమ్మ తల్లి స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు మరియు ఎన్నో ఉన్నత పదవులు అలరించాలని కోరుకుంటూ రాష్ట్రసేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ హీరకర్ శ్రీను ఎండి కరీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయ్ పూలే జయంతి జయంతి వేడుకలు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 3 హుజురాబాద్)

హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీ సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు ,సావిత్రి బాయ్ పూలే ఫోటోకు పూల మాలతో సత్కారం చేసి,పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలు విద్యార్థి దశ నుండే ధైర్యముగా ఉండి,ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ప్రయత్నం చేసి ,జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఈ సందర్భముగా తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో కళాశాల మహిళా అధ్యాపకులు సుగుణ, రేణుకా, శైలజ, సుహాసిని, రజిత, రజనీ,జ్యోతి, వనమాల,అధ్యాపకులు,విద్యార్థిని-విద్యార్థులు, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రీ బాయి పూలే 194 వ జయంతి వేడుకలు

### - సావిత్రీ బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం ఆశించదగ్గ విషయం

### - ఎమ్మార్ పియస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ ప్రతినిధి గంగారం మండల కేంద్రంలో ఈ రోజు సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అధ్యక్షులు సురేష్.మండల కమిటీ.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల బ్రతుకులు మార్చిన మహనీయురాలు గొప్ప సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే అని అన్నారు.భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళా లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రీ బాయి పులే అని మహిళా ఉపాధ్యాయులకు సముచిత గౌరవం సావిత్రీ బాయి పూలే జయంతి జనవరి 3 వ తేదీ నీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి సావిత్రీ బాయి పులే జయంతి నీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్శించ దగ్గ విషయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు మెంతినీ యాకయ్య అధికార ప్రతినిది దార చిరంజీవి కార్యవర్గ సభ్యులు పెరుక రామస్వామి రమేష్ జాషువా బిట్టు. పద్మ సారక్క లత పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పావని జంగయ్య యాదవ్,ముత్యాలు యాదవ్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జనవరి.03)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-నూతన సంవత్సర సందర్భంగా శుక్రవారం రోజున మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని,అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కడుపోల మల్లేష్,డిసిసి కార్యదరి ఉల్లి ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోత్కుపల్లి శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్,నార్ల మల్లేష్ యాదవ్,మాజీ వార్డ్ సభ్యుడు రహీం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,నాయకులు నర్సింగ్ రావు,ఫాయుమ్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు.

## భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వినమ్ర ఘన నివాళులు అర్పించినారు

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి3:
సావిత్రిబాయి పూలే 194 వ జయంతి.ఎల్కతుర్తి మండల కేంద్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వినమ్ర ఘన నివాళులు అర్పించిన వారు. నవభారత్ భావన నిర్మాణ సంక్షేమ మండలి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల సుమన్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు.అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాల్.స్వేరో మండల నాయకులు అంబాల ప్రశాంత్ . అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఆర్యన్ రాజ్.బిజెపి మండల నాయకులు ఎర్రోళ్ల రాజు.ఎన్ ఎస్ యు ఐ మండల్ నాయకులు గోడిశాల ప్రదీప్ గౌడ్.. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మొలుగూరి సంజీవ్.ఆటో యూనియన్ నాయకులు హింగరమేష్ ఎస్ సుమన్ఎల్కతుర్తి కాంగ్రెస్ నాయకులు అంబాల జగన్ శనిగరం రమేష్ చొప్పదండి సుమలత పంగ ఎలిషా. జంపాల అనిత .జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్.మహాత్మ జ్యోతిరావు



పూలే సతీమణి సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయుని తాను బహుజనుల స్వరాజ్యం కోసం మహిళలు అక్షరజ్ఞానముతో విజ్ఞానులను చేయుట కొరకు అహర్నిషాలు కృషిచేసి నారు భారత దేశం లో బహుజన రాజ్యాధికారం కొరకు మహాత్మ జ్యోతిరావు పూలే త్యాగానికి ప్రతిరూపముగా సావిత్రిబాయి పూలే నిరంతర కార్యాచరణ చేసినారు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ రాజ్యాధికారం కొరకు సమిష్టి కృషి చేసి బహుజనుల రాజ్యాధికారం సాధికారత కొరకు మనమందరం కృషి చేయాలని కోరినారు..

# పెరిగిన సివిల్ సప్లై హమాలిరేట్ల GO ను వెంటనే విడుదల చేయాలి:మేకల శ్రీనివాసరావు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
హుజూర్ నగర్ నియోజకవర్గ ఆర్సీ రవికుమార్
రాష్ట్ర కార్యదర్శి సివిల్ సప్లై యూనియన్ జిల్లా అధ్యక్షులు డిమాండ్.
గతంలో (04.10.2024) జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేసి పెరిగిన వేతనాలు ఇవ్వాలని జనవరి 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామని వెంటనే సమస్యను పరిష్కరించి పెరిగిన హమాలి కూలి రేట్లు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సి విల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావులిరాష్ట్ర ప్రభుత్వానికీ డిమాండ్ చేశారు సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ సివిల్ సప్లై గోదాం దగ్గర సమ్మె నిర్వహిస్తున్న అమాలి కార్మికుల సమ్మెకు మద్దతుగా లిమేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం మరియు పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి హమాలీ రేట్లు పెంచటం జరుగుతుంది. గత ఒప్పందం ప్రకారం 01.01.2024 నుండి కొత్త









రేట్ల ఒప్పందం తేదీ :04-10-2024 న జరిగిన అమలు జరగాల్సివున్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని కార్మికుల ఓపిక నశించి పోతే జరిగే పరిణామాలకు మా బాధ్యత కాదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినారు
. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్కు 26 నుండి రూ.35/-లకు పెంచాలి.
350కిలోల బెల్స్ బండల్కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతికి రూ.200/-లకు పెంచాలి
దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200లకు పెంచాలి. ఇయస్ ఐ సౌకర్యం కల్పించాలి.. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.
బోనస్ రూ.6500 నుండి రూ.10,000/-లకు పెంచి చెల్లించాలి.రిటరైన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి.యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి 2 వేలకు పెంచాలి. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ
గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలి.కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసి ఎటిఎం/ఎటిఆర్లను పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.
ఈ సమావేశంలో సివిల్ సప్లయీస్ హమాలి వర్కర్స్ యూనియన్(AITUC) నాయకులు బానోతు సైదులు పండుగ వెంకన్న పొనుగోటి గోపి జక్కుల మల్లయ్య ఏ బాలాజీ బి బిక్షం వెంకన్న చక్రాలు వెంకన్న లింగమ్మ రాములుతదితరులు పాల్గొన్నారు

# తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు





- సావిత్రిబాయి పూలే 194వ ఘన నివాళులర్పించిన
- తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 3:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల ఘన నివాళు లర్పించారు.తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య మాదిగ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే (1831 జనవరి 3%-% 1897 మార్చి 10) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి,ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి.
ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది.సమాజంలోని కులతత్వం,పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతీరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు.కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు,ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, మాణిక్ మాదిగ,తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ సాయ కార్యదర్శి చిలక గంగారాం మాదిగ,తడ్కల్ క్లస్టర్ డప్పుల అధ్యక్షులు యం.యాదయ్య మాదిగ,ఉపాధ్యక్షులు మోషే మాదిగ,డప్పుల ప్రధాన కార్యదర్శి లింగల గంగారం మాదిగ,జంగ్గి(బి)గ్రామఅధ్యక్షులుజబ్బ సాయిలు, ఘణపూర్ అధ్యక్షులు శ్రీను మాదిగ,చాప్ట (బి) గ్రామ ఉపాధ్యక్షులు మోజెస్ మాదిగ శ్రీకాంత్ మాదిగ,దేవదాస్ మాదిగ, మనోహర్ మాదిగ,సాయిలు మాదిగ, మేత్రిరాజుమాదిగ,మొగులయ్యమాదిగ,యోహాను మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంపై,కులవివక్ష పై పోరాడిన సామాజిక విప్లవ యోధురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సహపంతి భోజనాలు:యస్ పుణ్యవతి ఐద్వా అల్ ఇండియా కోశాధికారి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.03,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
సనాతన ధర్మంపై,బ్రాహ్మణీయ అగ్ర కుల ఆధిపత్యం పై,కులవివక్ష పై పోరాడి బాలిక విద్యకోసం కృషి సల్పిన సామాజిక విప్లవ యోధురాలు సావిత్రి బాయి పూలే అని అల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఏఐడీ డబ్ల్యుఏ) ఆల్ ఇండియా కోశాధికారి యస్ పుణ్యవతి కొనియాడారు.శుక్రవారం రోజున సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని బహార్ పేటలో సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మాట్లాడం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని పుణ్యవతి ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడుతూ
బాల్య వివాహాలు,సతీసహగమనం పద్ధతులు అమలు చేస్తూ,దళితులు,మహిళలు చదువుకోవద్దని ఉన్న ఆనాటి ఆచార సనాతన సంప్రదాయాలను బద్దలు కొట్టి బాలికల విద్యకోసం తమ జీవితాన్ని అంకితం చేసిన త్యాగధనులు సావిత్రి బాయి పూలే దంపతులు అని కొనియాడారు.స్త్రీ విద్య ద్వారా కుటుంబం మొత్తంప్రయోజకులుఅవుతారని,కులవివక్షత,అంటం





~నితనంపై పోరాడే చైతన్యం వస్తుందని సావిత్రి బాయి చేసిన కృషి యావత్ మహిళా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని తెలియజేశారు.
భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు.ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే నడిచిన దారిలో నడవడం అంటే నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మనుధర్మ శాస్త్ర విధానానికి వ్యతిరేకంగా పోరాడడం ద్వారానే సావిత్రి బాయి పూలేకు నిజమైన నివాళి అని తెలియజేశారు.మణిపూర్ లో భారత మాత నీ నడిరోడ్డు పై నగ్నంగా ఊరేగించిన హృదయ విదారక ఘటన దేశంలో జరగడం మన దేశంలో మత ఉన్మాద పరిస్థితి తెలియజేసిందని,ఈ లాంటి ఘటన చాలా సిగ్గుచేటని విమర్శించారు.సావిత్రి బాయికి నిజమైన వారసులుగా మనం పనిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,జిల్లా కమిటీ సభ్యురాలు మాయ రాణి,ఐద్వా నాయకురాలు అంబటి లలిత,ఎన్టీఆర్ది జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత,గడ్డంవాని,బండారుయాదమ్మ,ఎండి.సుబ్బి, కల్పన,,భావన,రమ్య,రాజన్న,సునీత,అంజలి,,జయశ్రీ,శరణ్య,లలిత,కమలమ్మ,లక్ష్మి,పోచమ్మ,ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
హుజూర్ నగర్ నియోజకవర్గ ఆర్సీ రవికుమార్
హుజూర్నగర్ టౌన్ హాల్ నందు ఈరోజు పట్టణ బీసీ సంఘం కాంగ్రెస్ అధ్యక్షులు పుప్పాల రవికుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, పట్టణ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తదనంతరం హుజూర్నగర్లో స్థానిక గురుకులాల మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ రెహనా బేగం గారు మరియు వారి స్కూల్ అధ్యాపక సిబ్బందికి సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా పట్టణ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, పాశం కోటమ్మ, జక్కుల





సుజాత, కమిటీ వారు శాలువాలు కప్పి గౌరవప్రదంగా సన్మానించడం జరిగింది కార్యక్రమంలో తన్నీరు మల్లికార్జున్ రావు గారు, ఎరగాని నాగన్నగౌడ్ గారు మాట్లాడుతూ దేశానికి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని బలహీన వర్గాల వారి కోసం పోరాడిన గొప్ప మహనీయురాలని సావిత్రిబాయి పూలే గారు మరణించిన ఆమె ఆశయాలు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు కార్యక్రమానికి అధ్యక్షత కొత్తూరు క్రాంతి కుమార్ వహించగా , సోషల్ మీడియా వారియర్స షేక్ అనీఫ్, కందుకూరి రాము, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి //జనవరి 3 హుజురాబాద్)
మానవ వికాస వేదిక ఆధ్వర్యం లో తేదీ 03 -01 -2025 రోజున మహాత్మ జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా శుక్రవారం రోజు విజ్ఞాన వికాస కేంద్రంలో జయంతి కార్యక్రమం మానవ వికాస వేదిక మరియు మిత్ర సంఘాల ఆధ్వర్యంలో జరిగినది.
ఆనాటి కాలంలో బ్రాహ్మణ భావాజాలం కలిగి ఉన్న వారందరూ స్త్రీలను విద్యకు దూరంగా ఉంచిన కాలంలో స్త్రీలు చదివితే పురుషులకు నష్టం జరుగుతుందని చెప్పిన కాలం అది.మహాత్మ జ్యోతిరావు పూలే తన సతీమణి అయిన సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పించి అప్పుడు పాఠశాల ఏర్పాటు చేసి స్త్రీలను చదువుకోడానికి రమ్మన్నప్పుడు ఆచారానికి విరుద్ధమని వారు రాని సమయంలో నా భార్య చదివితే నాకేం కాలేదు కదా అని చెప్పి మీరు కూడా విద్య నేర్చుకోవాలని విద్యావంతులు కావాలని చెప్పి మొట్టమొదటి





మహిళా టీచర్ గా సావిత్రిబాయి పూలే ద్వారా స్త్రీలకు చదువు నేర్పించడం జరిగింది.కొంతమంది బ్రాహ్మణులు ఆమెను అనేక విధాలుగా అవమానపరుస్తూ ఎన్ని ఇబ్బందులు పెట్టిన వారికి విద్యను బోధించడం జరిగింది .అలాంటి మహనీయురాలు యొక్క జయంతి జరుపుకోవడం గర్వకారణంగా ఉందని పలువురు నాయకులు కొనియాడారు.
ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ఉమెన్స్ డే గా సెలవు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ
నినాదలతో జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శిరొంటాలబుచ్చయ్యసమన్వయకర్తగా మరియు కొంకటి స్వామి జిల్లా ఉపాధ్యక్షులు మానవ వికాస వేదిక, మొలుగూరి ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి, హుజురాబాద్, కల్వాల మల్లయ్య ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మారేపల్లి శ్రీనివాస్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు,.ఎండి రఫీ అడ్వకేట్, .నారాయణ ఎలా బోతారం, . రొంటాల రాజ్ కుమార్ హుజురాబాద్,. ఎం అశోక్ వెనుకపల్లి . భోగం రమేష్ జిల్లా అధ్యక్షులు మానవ వికాస వేదిక కరీంనగర్ . ఇల్లందుల రమేష్ అంబేద్కర్ నాయకులు, తదితరులు పాల్గొని పూలతో జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# కార్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ



యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణంలోని డాల్ఫిన్ హోటల్ దగ్గర మహాత్మా గాంధీ కార్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మునీర్ బాయ్,మహాత్మా గాంధీ పంచర్ షాప్ యూనియన్ లీడర్ మొహమ్మద్ ఉస్మాన్,రజాక్ బాయ్ మెకానిక్ లు పాల్గొన్నారు

# ఘనంగా ఉపద్యాయురాల దినోత్సవం

జన సముద్రం న్యూస్
చిన్న శంకరంపేట మండలం జనవరి 3 మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట మండలం MPPS గజగట్లపల్లి పాఠశాలలో ఈరోజు సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలలో భాగంగా మా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, కవిత, లత, గార్లను మరియు అంగన్వాడీ టీచర్స్ స్వప్న, వసంత గార్లను సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థులకు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను తెల్పనైనది.



# రోడ్డు భద్రతల పై అవగాహన పెంచుకోవాలి

## ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలి :సాయికృష్ణ జిల్లా రవాణా శాఖ అధికారి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
దేశ వ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు జరుపుకునే“జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై -2025” అవగాహన పెంచుకొని, ప్రమాదాలు జరగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ కోరారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో లో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ ఉద్యోగులు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా, ప్రమాద తీవ్రత తగ్గించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో, యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి







చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల యాదగిరిగుట్ట కొండపైన ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ప్రాణ నష్టం జరుగకుండా ప్రమాద తీవ్రతను తగ్గించిన యాదగిరిగుట్ట డిపో డ్రైవర్ నరసింహనుఅభినందించి శాలువాతో సత్కరించారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరుగకుండా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.
అనంతరం ఆర్టీసీ సిబ్బంది తో కలిసి “జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025” స్టిక్కర్లను, బ్యానర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, యాదగిరిగుట్ట డిపో డ్రైవర్లు, కండక్టర్లు మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వినమ్ర నివాళి

## - రామంతపూర్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బుర్ర మహేందర్

జనసముద్రం దినపత్రిక జనవరి 3 ఉప్పల్ ప్రతినిధి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు దీటి మల్లయ్య మాట్లాడుతూ మహిళలు చదువుకుంటూనే ఆ ఇంటికి వెలుగు అని చాటిన దిశాలి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో మొదటి మహిళా పాఠాలకు పునాదులు వేశారన్నారు. అత్యంత గౌరవనీయమైన మహిళా ఉపాధ్యాయుల ఒకరైన సావిత్రిబాయి పూలే విద్య



ద్వారా స్త్రీలు మరియు అంటరానివారి అభ్యున్నతికి తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేసింది అని, ఆ మహనీయురాలి జయంతిని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా హర్షణీయమని మరియు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఎం జగదీష్, కే రంజిత్ కుమార్, బుర్ర నరసింహ,కేలక్ష్మణ్, జి సురేష్, ఎస్ మల్లేష్ యాదవ్, వి సురేష్, జి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు..

# సమాజ శ్రేయస్సులో మీడియా పాత్ర కీలకమైనది

## కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ

వెల్దండ,జనవరి,04(జనసముద్రం న్యూస్) ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిలా పనిచేస్తూ సమాజశ్రేయస్సులో పత్రికల పాత్ర కీలకమైనదని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ అన్నారు,ప్రాణాలను ఫణంగా పెట్టి రాత్రింబవళ్ళు తేడా లేకుండ అన్యాయం,అవినీతి,చీకటి కోణాలను వెలుగులోకితెస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని ఆయన అభినందించారు,జనసముద్రం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం జనసముద్రందినపత్రికరిపోర్టర్కేశమని జంగయ్య,స్థానిక నాయకులతో కలిసి పెద్దాపురం తన ఆఫీసులో కృష్ణ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలుగెత్తుతూ ప్రజల పక్షాన



నిలుస్తున్న జనసముద్రం దినపత్రిక అన్నివర్గాల అభిమానం చురగొన్నట్లు ఆయన ప్రశంసించారు.

# మహిళల చదువు,అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిభాయి పూలే

## భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలు.



జనవరి 3 (జనసముద్రం న్యూస్ చింతపల్లి) చింతపల్లి మండలం వింజమూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలలో శుక్రవారం రోజు సావిత్రిభాయి పూలే 194వ జయంతిని భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగావింజమూరుజడ్.పి.హెచ్.ఎస్పాఠశాల లో విద్యను బోధిస్తున్న మహిళా ఉపాధ్యాయురాలను శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే మహాత్మ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆరెకంటి మురళి భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం చింతపల్లి మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ



ఉపాధ్యాయురాలుగా పేరు గడించారన్నారు. 19వ శతాబ్దపు ఆనాటి అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ బానిస సంకెళ్లను తెంచి సమాజంలో మహిళలకు, వితంతువులకు, బాలికలకు, అణగారిన వర్గాలకు విద్య,గౌరవాన్ని సాధించిన విదుషీమణి సావిత్రిబాయి అని అన్నారు. సావిత్రిబాయి జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళోద్ధరణకు సావిత్రిబాయి చేసిన సేవలు అనన్యం అసామాన్యం. సావిత్రిబాయిని భారతీయ మొదటి తరం స్త్రీవాదిగా వర్ణిస్తారన్నారు. సావిత్రీబాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో, 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించిందన్నారు. సావిత్రి బాయికి 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలేతో 1840లో వివాహం జరిగిందని. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు అన్నారు. జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. కొల్హాపూర్ లోని ఫర్రార్ ఇనిస్టిట్యూట్లో ఉపాధ్యాయ శిక్షణపొంది, 1848 లోభర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిందని, ఇలా పాఠశాల ఏర్పాటు చేసి నడుపటం ఉన్నత వర్గాలకు నచ్చలేదన్నారు. దీంతో ఆమెపై వేధింపులకు పూనుకున్నారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సతీసహగమనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. మగవారికి మాత్రమే చదువుకునే పరిస్థితులలో నుండి ఆడవారు కూడా చదువుకునే స్థితికి తీసుకొచ్చిన మహా గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారుడు ఆరెకంటి జగన్ గ్రామ యువ నాయకులు కొప్పుల దయానంద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం మహిళా ఉపాధ్యాయురాలు రెహానా బేగం లక్ష్మీ కుమారి మేడం తదితరులు పాల్గొన్నారు.

# మైలారం పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు.

## మైలారం పాఠశాలలో మహిళా టీచర్ల కు ఘన సన్మానం.



జనసముద్రంన్యూస్ జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 3 జనవరి

కరీంనగర్ జిల్లాలోని మైలారం పాఠశాలలో చదువులతల్లి, భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీ, పురుషులు సమానమని, ఇందుగలరు, అందు లేరని సందేహం లేకుండా స్త్రీ లు అన్ని రంగాలలో ముందున్నారని, వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పూలే దంపతుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసికొని జీవితం లో ముందుకు దూసుకు వెళ్ళాలని సూచించారు.

తదనంతరం మహిళా ఉపాధ్యాయినిలకు (ప్రనిత, సునిత) మేడం లకు ఘనంగా సన్మానించారు.

ఈ జయంతి వేడుకలలో ఉపాధ్యాయ సిబ్బంది అమర్ నాథ్, రాం.రాజయ్య, జి. మహేష్, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసముద్రం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

## మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,భాష గౌడ్

వెల్దండ,జనవరి,04(జనసముద్రం న్యూస్) వెల్దండ మండల కేంద్రంలోని జనసముద్రం దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ నీ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య మరియు మాజీ వార్డ్ మెంబర్ కేశమని భాష గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కేశమని భాషగౌడ్ మాట్లాడుతూ అక్షరం సాక్షిగా ప్రజల పక్షంగా వాస్తవిక వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్తా కథనాలు అందిస్తున్న జనసముద్రం దిన పత్రిక నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసముద్రం న్యూస్ రిపోర్టర్



కేశమోనిజంగయ్య,పురుగుల లాలయ్య, రామచంద్రయ్య, పర్వతాలు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# స్త్రీలకు విద్య వద్దన్న బ్రాహ్మణులకు కూడా విద్యను నేర్పిన గొప్ప వ్యక్తి సావిత్రి పూలే

## -ఘట్కేసర్ 2వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.03) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం రోజున వారి చిత్రపటానికి ఘట్కేసర్ 2వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ పూలమాలలువేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుదర్మ శాస్త్రంప్రకారంస్త్రీలు కూడా శూద్రులేనని,శూద్రులకు విద్య నిషేధమని అందుకే ఆనాటి సమాజంలో స్త్రీలకు విద్య అందలేదని,సావిత్రిబాయ్ పూలె కి మహాత్మా జ్యోతిభా పూలే విద్యను నేర్పించడం వల్ల ఆమె విద్యను అభ్యసించిందని అన్నారు.విద్య ద్వారా చైతన్యం,జ్ఞానంకలిగిసమానత్వంపొందుతారని,సమాజం అభివృద్ధి చెందుతుందని అందుకు స్త్రీలకు విద్యను నేర్పించాలని కంకణం కట్టుకొని సొంత



అత్తమామలు గృహ,గ్రామ బహిష్కరణ చేసినప్పటికీ వెనుకడుగు వెయ్యకుండా జనవరి 1 న 18 సంవత్సరాల వయస్సులో మొట్టమొదటి పాఠశాలను స్థాపించి విద్యను అందిస్తుంటే తట్టుకోలేని బ్రాహ్మణులు సావిత్రిబాయి పూలే మీద పెండ నీళ్లు చల్లడం,రాళ్లతో కొట్టడం లాంటివి చేశారని అయినప్పటికి భయపడకుండా చదువును చెప్పడం వల్ల అనతికాలంలోనే మద్దతు రావడం వల్ల తన జీవిత కాలంలో మొత్తం 32 పాఠశాలలను స్థాపించిందని అన్నారు.తనను ఇబ్బంది పెట్టిన బ్రాహ్మణ స్త్రీలకు కూడా చదువు చెప్పి చివరికి బ్రాహ్మణ అబ్బాయి ఎశ్వంత ను దత్తత తీసుకొని తన పోరాటం కొనసాగించిదని,చదువు కోసమే కాకుండా అంటరానితనానికివ్యతిరేకంగా,అనాథల కోసం,ప్లెగు వ్యాధి నిర్మూలన కోసం పనిచేస్తూ చివరికి ఆ ప్లెగు వ్యాధితో మరణించిందిన్నారు.ఆమె పుస్తకాలను కూడా రాశారని,సత్య శోధక సమాజ్ బాధ్యతలు కూడా నిర్వహించిన గొప్ప పోరాట యోధురాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా నేడు సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవంగా ప్రకటించిందన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జనసముద్రం న్యూస్, భీమారం:

భీమారం గ్రామానికి చెందిన ఆవులు ఓదెలు కుటుంబ కలహాలతో గత నెల 23వ తేదీనపురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్లో చేర్పించడంతో ఈనెల మూడో తేదీ ఉదయం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో మృతి చెందినట్లు భీమారం ఎస్సై కె శ్వేత తెలిపారు ఎస్సై మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఆవుల ఓదెలు(43) మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో అతని భార్య పద్మ పిల్లలను తీసుకొని తల్లిగారింటికి వెళ్లడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

# జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే





జనసముద్రం న్యూస్ జైపూర్:

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జైపూర్ మండలంలోని టేకుమట్ల ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని(ఉమెన్స్ టీచర్స్ డే గా) జరుపుకోవాలని ఆదేశాల మేరకు సావిత్రిబాయి పూలే సమాజంలో శూద్రులకుఅంటరానివాళ్లకుస్త్రీలకువిద్యను అందించాలని విద్యాసంస్థస్థాపించారనిఅలాగే సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలు మూఢనమ్మకాలు సతీసహగమనం లాంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని వితంతువులకు పునర్వివాహాలు జరిపించి భర్త జ్యోతిరావు పూలే మరణం తర్వాత సత్యశోధక్ సమాజ్ బాధ్యతలు చేపట్టి 1890లో ప్లేగు వ్యాధి పూణే నగరంలో ప్రబలినప్పుడు 66 సంవత్సరాల వయసులో దత్త పుత్రుడు యశ్వంత్ తో కలిసి ప్లేగు వ్యాధి సోకిన రోగులకు సేవ చేస్తూ మరణించిందని తాను అనుకున్న లక్ష్యం కోసం చివరి శ్వాస వరకు శ్రమించిన సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి అంగన్వాడి టీచర్ వరలక్ష్మి టేకుమట్ల మాజీ సర్పంచ్ గోనె నరసయ్య ఈగ సురేందర్ బాల వెంకటేష్ పాల్గొన్నారు

# చైతన్యవంతమైన మహిళలే నూతన ప్రపంచాన్ని నిర్మించగలరు

**- మామిండ్ల సాంబలక్ష్మి భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి**

**- భారతదేశంలో ప్రథమంగా బ్రాహ్మణీయ కులతత్వ సంస్కృతి మత ఉన్మాద వ్యవస్థలపై యుద్ధాన్ని ప్రకటించిన సాంఘిక విప్లవ వీరులు ఆదర్శ దంపతులు మహాత్మ జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే లని మామిండ్ల సాంబలక్ష్మి మాట్లాడుతూ తెలిపారు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 3

మహబూబాబాద్ జిల్లా సమితి. ఆద్వర్యంలో సాంఘిక సామాజిక విప్లవ నారీమణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మామిండ్ల సాంబలక్ష్మి భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ విద్యను ఆయుధంగా పీడితుల చేతిలో పెట్టి అధర్మ వ్యవస్థపై ధర్మ యుద్ధాన్ని ప్రకటించిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళా లోకం మహిళా హక్కుల కొరకు




ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

అణగారిన బహుజన సమాజానికి అక్ష రాలు నేర్పిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆమె భారత దేశపు చదువుల తల్లి విద్య తోటి వివేకం వస్తుంది వివేకంతో సమాజాన్ని సమూలంగా మార్చవచ్చన్నారు భూస్వామ్య వ్యవస్థ కింద కులాలను స్త్రీలను కనీసం మనుషులుగా గుర్తించక నిరాకరించిన బ్రాహ్మణీయ ఎగువకుల వ్యవస్థపై అక్షరాయుధంతో పోరాటాలు నేర్పిన సాంఘిక విప్లవ నారీమణి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళా లోకం సమ సమాజ వ్యవస్థ నిర్మాణం కొరకు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాగెల్లి యాకమ్మ తోట రాజకుమారి ఎర్రోజు పద్మ, మాచర్ల ఉపేంద్ర సమ్మక్కతదితరులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం04,జనవరి,2025

# అందరికీ అందుబాటులో ఖాసిం కాటన్ స్టోర్స్ ప్రారంభించిన ఖాసిం బ్రదర్స్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 03:
మహబూబాబాద్ ఖమ్మం రైల్వే స్టేషన్ రోడ్ లో సుమారు యాభై ఏళ్లుగా వంశ పారంపర్యంగా వస్తున్న తమ వృత్తి అగు కాటన్ వర్క్స్ పనులలో అపార అనుభవం కల్గిన షేక్ ఖాసీమ్ సోదరుడు షేక్ గౌసియా హుస్సేన్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఏరియా అస్పత్రి పక్కన కాటన్ వర్క్స్ షాప్ నెలకొల్పంగా నేడు ఖాసీమ్కుటుంబసభ్యులచేతుల మీదుగా ప్రారాన్భించారు. ఈ సందర్బంగా ఖాసీమ్ మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యంత అందుబాటు ధరలలో తమ కాటన్ పరుపులు,దిండ్లు తదితర ఉత్పత్తులు ఉంటాయని, అలాగే తాము పాత కాటన్ పరుపులు రిపేర్ చేసి కూడా



అందిస్తామని మహబూబాబాద్ జిల్లా ప్రజలు తమ నిరంతర సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలోఖాసీమ్కుటుంబ సభ్యులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షు మేకపోతుల నరేందర్ గౌడ్ మరియు తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్ట రాజు యాదవ్ ఆదేశానుసారం తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు ఆధ్వర్యంలో



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 3
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల మెయిన్ రోడ్ నందు శ్రీ శ్రీ శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకుపూలమాలలువేసి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే194వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది.

**ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా :**
కత్తి రమేష్ గౌడ్ ఇర్సులపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచి విచ్చేసి కత్తి రమేష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు,
చదువుల తల్లి,సంఘ సంస్కర్త, రచయిత్రి అణగారిన వర్గాల మాతృమూర్తి శ్రీమతి సావిత్రిబాయి పూలే. విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలీయంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పెకలించి శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి రాధాకృష్ణ గౌడ్ మరియు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి గండు సురేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బయ్యారం మండల కోశాధికారి కీర్తి ఉదయ మేరు , మరియు బీసీ నాయకులు కోదుమూరి సురేష్ పద్మశాలి , పొన్నం శ్రీనివాస్ గౌడ్ తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై మోడల్ స్కూల్లో అవగాహన సదస్సు

## జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం- సిఐ ప్రకాష్ గౌడ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ కళాశాలలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ- సైన్సు- డ్రగ్స్ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రకాష్ గౌడ్ హాజరైమాట్లాడుతూసమాజంలోనిఉన్నమూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా




ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వేముల మహేష్ గౌడ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.3)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్.వారితోపాటు ఘనపురం మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి,తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలిపినారు.

# బహుజనుల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలే అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు రాందాస్

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: జనవరి 03:
బహుజనుల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలే అని, సావిత్రి బాయి పూలే అందరికీ ఆదర్శమని అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు ముల్కల రాందాస్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సావిత్రి భాయి పూలే 194 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు మొదట విద్యను అందించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు.బాలిక విద్య, వితంతు విద్యతో పాటు సత్య శోధక్ సమాజ్ స్థాపనలో ఆమె పాత్ర మరువలేనిదన్నారు.తాజాగా తెలంగాణ ప్రభుత్వం సావిత్రి బాయి పూలే



జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరమన్నారు.నేడు ప్రభుత్వం అనేక బీ సీ గురుకులాలను పూలే దంపతుల స్ఫూర్తితోనే ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.అనంతరం జిల్లా నాయకులు శనిగారపు లింగన్న మాట్లాడుతూ సావిత్రి బాయి ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం మాజీ మండలాధ్యక్షుడు దొంత నర్సయ్య,ప్రధాన కార్యదర్శి అకెనపల్లి శిల్పతి,నాయకులు బిరుదుల ధర్మన్న, లింగంపెల్లి వెంకటేష్, అడ్లూరి దేవేందర్,రాపెల్లి భగవాన్ దాస్,గోల్కొండ సత్తయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు బోనగిరి కుమార్, మేకల బానేష్, చిప్పకుర్తి శ్రీనివాస్,మేకల దిలీప్, నాయి బ్రాహ్మణ సంఘం, రజక సంఘం నాయకులు చెరుకు వేణుగోపాల్, నేరెళ్ల లక్ష్మీ రాజం తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయికి సముచిత గౌరవమిచ్చిన కాంగ్రెస్ పార్టీ

**- బీసీల నేస్తం కాంగ్రెస్ హస్తం**
**- పదేళ్లు బీసీలను పట్టించుకోని బీఅరెస్**
**- స్థానిక సంస్థల్లో బీసీరిజర్వేషన్లను కుదించిన పాపం బీఅరెస్ దే**
**- స్థానికసంస్థల్లో లబ్దికోసమే కవితనోట బీసీల పాట.**
**- బీసీలగురించి మాట్లాడే నైతికహక్కు బీఅరెస్ కు లేదు. శంతన్ రామరాజు**
**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 3
మహాబూబబాద్ పట్టణ పరిధిలో పూలే జంక్షన్, మహబూబాబాద్ సావిత్రీబాయిపూలేకు సముచిత గౌరవమిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. సావిత్రీబాయి 194వ. జయంతిని పురస్కరించుకుని స్థానిక పూలే జంక్షన్లో ఆమె చిత్రపతానికి పాలాభిషేకం నిర్వహించారు.
బీసీ సంఘ నాయకులు నలమాస విక్రమ్ అధ్యక్షతననిర్వహించినఈకార్యక్రమంలోముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని 'మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా" ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ గొప్పదనమని కృతజ్ఞతలు తెలిపారు. చదువే



మనిషిని మనిషిగా చేస్తుందనే సత్యాన్వేషణలో ఎంతోమంది మహిళల జీవితాల్లో అక్షరదీపాన్ని వెలిగించిన ఘనత సావిత్రీబాయిదని పేర్కొన్నారు. సావిత్రీబాయిపూలె, జ్యోతిరావు పూలే తమ జీవితాల్ని విద్యావ్యాప్తి కోసం త్యాగంచేసిన గొప్పమహనీయులని కొనియాడారు. వారిసేవలను గుర్తించిన రేవంత్ సర్కార్ రాష్ట్రంలో చదువుకు పెద్దపీట వేస్తోందన్నారు. శ్రీవిద్యను ప్రోత్సహిస్తూ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆత్మగౌరవ జీవనంలో ముఖ్యభూమిక పోషిస్తోందన్నారు. బీసీల నేస్తంగా మారిన కాంగ్రెస్ పార్టీని చూసి ఓర్వలేని బీఅరెస్ బీసీ ఉద్యమమంటూ కొత్తడ్రామాకు తెరలేపిందన్నారు. అందులో భాగంగానే ఇయాల కల్వకుంట్లకవిత హైద్రాబాద్ లోని ఇందిరపార్కువద్ద బీసీల రణభేరి చేపట్టడం స్థానిక ఎన్నికల్లో లబ్దికోసమేనని ఎద్దేవాచేశారు. పదేండ్ల బీఅరెస్ పాలనలో బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. నాడు ఇందిరా పార్కులో ప్రజానిరసనలను నిషేధించి ఇయ్యాల కవిత 42% బీసీల రిజర్వేషన్లకోసం అదే పార్కులో సభ నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల్లో 34%ఉన్న బీసీల వాటాను 23%తగ్గించిన నీచచరిత్ర బీఅరెస్ దని ఆగ్రహం వెళ్లగక్కారు. బీసీ యువతకు లోన్లు ఇవ్వకుండా, ఉపాధి చూపకుండా బడ్జెట్లో ప్రకటించిన నిధులను సైతం ఖర్చుపెట్టని బీసీ ద్రోహి బీఅరెస్ అని దుయ్యబట్టారు. అధికారదాహంతో బీసీలను ఓటుబ్యాంకుగానే వాడుకున్న బీఅరెస్ అధికారం పోగానే బీసీ రాగాలు అందుకుందని అసహనం వెళ్లగక్కారు. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీజేపి బీసీల ఉద్యోగాలు దొంగిలించిందన్నారు.
ఏదేమైనా బీసీలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టలేని దుస్థితిలో లేరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. జనాభాలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా కేంద్ర,రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచిన బీసీలు తమవంతు సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలు తమహక్కుల సాధనలో భాగంగా ఐక్యతతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు.
ఇంకా ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులునారాయణ్ సింగ్, రావిశెట్టి చంద్రశేఖర్, గుంజే హనుమంతు, నల్ల ఆవేత్ కుమార్, గుందోజు జలందర్, మేకల నరేష్, వరిపెల్లి సందీప్, పుట్ట విష్ణుమూర్తి, గంద్రాతి మల్లేష్, కొండి సాయికిరణ్ నేత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహులగూడెం లో సావిత్ర బాయి పూలే జయంతి ఘనంగా వేడుకలు

## భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే

మునగాల ప్రతినిధి
( జనసముద్రం న్యూస్ )జనవరి 3
మునగాల మండలం నరసింహుల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గొల్లపూడి రమేష్ బాబు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే మానవజాతికి చేసిన సేవలు ఈ దేశంలో మహిళలకు విద్యా అనేది ఎంత అవసరమో ఈ దేశ అభివృద్ధి అనేది మహిళలు విద్య నేర్చుకున్నప్పుడే సాధ్యమవుతుంది అనిఈదేశంలోమొట్టమొదటిపాఠశాలనుస్థాపించిన టువంటి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఈ దేశంలో ఉన్నటువంటి




ప్రజలకు సేవ చేయడానికి తన బ్రతుకును తన భర్త తోకలిసిత్యాగం చేసినటువంటి గొప్ప మానవతావాది అని కొనియాడినారు.




ఈ కార్యక్రమం లో శ్రీనివాసరావు ,హరికృష్ణ, ప్రకాశం,వైరమేష్,కృష్ణయ్య,శ్రీనివాసు,నారాయణరెడ్డి , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- మాదిగ లేదని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి..**
**- దళిత ఇండస్ట్రీ అసోసియేషన్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య**

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ మాదిగ లెదర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దళిత ఇండస్ట్రీ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్ళు టిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినటువంటి లిడ్ క్యాప్ సంస్థను కెసిఆర్ ముఖ్యమంత్రి తెలంగాణ లెదర్



కార్పొరేషన్ గా నామకరణం చేసి లిడ్ క్యాప్ పేరును తొలగించారు తెలంగాణ లెదర్ కార్పొరేషన్ బోర్డు మెంబర్లు గాని లెదర్ కార్పొరేషన్ నుంచి తయారుచేసిన లెదర్ వస్తువులు మాదిగ కమ్యూనిటీకి సంబంధం లేని వ్యక్తులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో సొమ్ము చేసుకున్నారు అందువల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాదిగల ఏబిసిడి వర్గీకరణ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం తీర్మానం చేసిన మొదటి వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి అదేవిధంగా సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సాధ్యమైనంత త్వరలో ఏబిసిడి వర్గీకరణ జరగాలని వన్ మెన్ కమిషన్ కూడా ఇవ్వడం జరిగింది నాలుగు తారీకు జరగబోయే క్యాబినెట్ లో కూడా వర్గీకరణ అంశం చర్చకు వచ్చే అవకాశం ఉంది అందులో భాగంగా మాదిగ లెదర్ కార్పొరేషన్ బైలాస్ మార్పుటకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ గారు హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా దళిత ఇండస్ట్రీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చేయడం మహేందర్ చెడ అంబేద్కర్ బొట్ల శ్రీనివాస్ ఎంపి గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఓపెన్ జిమ్ ఏర్పాటు చెయిస్తా

## ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జనవరి.3)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని గురుకుల కళాశాల మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంతో పాటు,యువకులకు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి గతం లో కొన్ని చోట్ల ఓపెన్ ఏర్పాటు చేశామని అదేవిధంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న



గురుకుల కళాశాల మైదానంలో నిత్యం ఎంతో మంది వాకర్స్ ఉంటారని అదేవిధంగా యువత రన్నింగ్ చేస్తారని,ఇలాంటి చోట ఒక ఓపెన్ జిమ్ ఉంటే ప్రజలకు ఉపయుగకారంగా ఉంటుందని భవిస్తూ రానున్న రోజుల్లో 12 లక్షల రూపాయల నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,గురుకుల్ వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సారా శ్రీనివాస్ గౌడ్ మరియు సభ్యులు మంగు శ్రీనివాస్ రావు,గోదా సురేష్యాదవ్,శ్వేతారెడ్డి,బిందునవీన్,రాజు,శంకర్, ఈశ్వర్,రవిశంకర్,బాలకృష్ణ,అంకంసురేష్యాదవ్, నాగరాజు,గాజుల వీరేందర్ యాదవ్,శంకర్,పల్లె విజయ్ గౌడ్,రవి కాంత్,రాజు గౌడ్,హరి,మోహన్ రెడ్డి,గణేష్ గౌడ్,బాబ్యా తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్య కోసం అహర్నిశలు శ్రమించిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

## పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం

ఖానాపూర్ నియోజకవర్గం
జనవరి 03 జనసముద్రం న్యూస్
ఉట్నూర్ లోని ప్రభుత్వ కాలేజీ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం మాట్లాడుతూ
స్త్రీ విద్య కోసం అహర్నిశలు శ్రమించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారుమూఢనమ్మకాలకు, కుల వివక్షతకు వ్యతిరేకంగాపోరాడినతొలి మహిళా సంఘసంస్కర్తగా



కీర్తించారు.
1847 లో తన భర్త ఆయన జ్యోతిరావు పూలేతో కలిసి మహిళా పాఠశాల ప్రారంభించింది అని తెలిపారు
సాంఘిక దురాచారాలకు మహిళల విద్య బోధనకు తీవ్రమైన కృషిని చేశారు అని తెలిపారు సావిత్రిబాయి పూలే సామాజిక ఉపాధ్యాయురాలు అని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు జి గంగాధర్, ఆర్ సంజీవ్, టి వైభవ్, ఏం సి స్టన్,కే నవీన్, గణేష్, సత్యం, కరుణ్ తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 3

కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే పుట్టినరోజును జాతీయ మహిళా విద్యా దినోత్సవంగా ప్రకటించాల బాలిక విద్య కోసం జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అన్నారు.

సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం ముందున్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లింగ వివక్ష, కుల అసమానుతలపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు



కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని అర్పించారని పేర్కొన్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఆధునిక భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళ విద్యా దినోత్సవంగా ప్రకటించాలని టి పి టి ఎఫ్ డిమాండ్ చేస్తూ వస్తుందని అన్నారు. సావిత్రిబాయి పుట్టినరోజును "జాతీయ మహిళా విద్య దినోత్సవంగా" ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ 2018 లోనే తీర్మానం చేసిందని తెలిపారు. ఫెడరేషన్ కార్యకర్తలుగా ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్రప్రధానకార్యదర్శిమైసశ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్లు చంచు శ్రీశైలం, ఏ సువర్ణ, జిల్లా బాధ్యులు బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్ మహబూబాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, కురవి మండల ప్రధాన కార్యదర్శి ఓదెల శివకుమార్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, నాయకులు ఏ గోవర్ధన్, కోడెం శ్రీనివాస్, సోమ రవి ఇతరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డబ్బులు మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

**- వర్గీకరణ లక్ష్యంగా ప్రతి మాదిగ కళాకారులు ముందుకు రావాలి**
**- గుగ్గిళ్ల పీరయ్య మాదిగ ఎంపీఎస్ జాతీయ నాయకులు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జనవరి 3

మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మందకృష్ణ మాది గారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాదిగ మరియు సబ్బండ కులాల కళాకారులతో పోలేపాక ఎల్లయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గుగ్గిల పీరయ్య మాదిగ మరియు లిదుప్పేల్లి అనిల్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా ఆలస్యం చేస్తూ మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుంది.



న్యాయబద్ధమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ కేంద్రంలో జరిగే వెయ్యి గొంతులు-లక్ష డబ్బులు కార్యక్రమాన్ని అలాగే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో మాదిగ కళాకారుల చేత ప్రదర్శనలు ఉంటాయని అన్నారు. ప్రతి మాదిగ బిడ్డ కూడా మాదిగ కళాకారులు చేపట్టే ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే హైదరాబాద్ కేంద్రంలో జరిగే వేయి గొంతులు - లక్ష దప్పుల మహా ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ కూడా ఒక దప్పును చేత పట్టుకొని హాజరు కావలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు మాదిగ కళాకారులు కొమురు వెంకన్న, దర్శనం యుగేందర్,నరేష్,చారు జిన్న,గడ్డం రాజమౌళి ,బండ వెంకన్న ,కే సత్యనారాయణ,అశ్విని, కవిత,మరియు ఎంఆర్పీఎస్ నాయకులు శాగంటి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి,ఇరుగు రవికుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, యాకూబ్ పాషా విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు,మిరియాల శ్రీను మాదిగ, కంటిపూడి అరుణ్ కుమార్ ,గంట శ్రీనివాస్ మాదిగ ,పులి సోమయ్య ,పులి సతీష్ ,బందెల కిరణ్ కుమార్ మాదిగ,ఆయనలవెంకన్నమాదిగ,కంచనపల్లిదయాకర్ మాదిగ ,కందిపాటి వెంకటేష్ మాదిగ ,ఈదురు సైదులు మాదిగ,కొమ్ము నాగరాజు మాదిగ, వేల్పుల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం హరిత మిత్ర అవార్డు గ్రహీత.ధైద వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 3

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్జీవోస్ కాలనిలో పుట్టిన రోజు జరుపుకుంటున్న కొమిరె సౌజన్య కు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న వారికి మొక్కను బహుకరించారు

ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ.......పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలి. మనం చేసే పనుల వలనే అన్నీ జరుగుతున్నాయి. దాన్ని నివారంచటం మన చేతుల్లోనే ఉంది. మనం వాడే పరికరాల వలనే ఇదంతా జరుగుతోంది.

ఇంధనం వాడకాన్ని తగ్గించాలి. కాలుష్యాన్ని



కలిగించే వస్తువుల వాడకం తగ్గించాలి. ముఖ్యంగా ప్లాస్టిక్స్ వాడకాన్ని తగ్గించాలి.

ప్లాస్టిక్స్ భూమిలో కొన్ని వేల సంవత్సరాల వరకు విలీనం కావు... మనం వదిలే కలుషిత గాలి వల్ల కూడా ఎంతో కాలుష్యం జరుగుతోంది,

ఇదంతా కలగకుండా కాపాడాలి అంటే చెట్లను పెంచాలి.

మనం పీల్చే గాలి చెట్ల నుండి వస్తుంది. అదే ప్రాణ వాయువు. కావున ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడే మొక్కలు నాటాలని , తమ పుట్టినరోజులు పెళ్లి రోజులు ఇండ్లలో జరిగే అన్ని కార్యక్రమాలలో వేడుకల సందర్భంగా ఆరోగ్యాన్నిచ్చే ఔషధ మొక్కలను పండ్ల మొక్కలను పూల మొక్కలను బహుకరిస్తుంటానని సామాజిక బాధ్యత కలిగిన పౌరులందరూ తనలాంటి పర్యావరణ ప్రేమికులను ప్రోత్సహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షులు దైద వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి కోశాధికారి దోసపాటి మల్లయ్య గౌరవ అధ్యక్షులు ఏర్పుల వీరస్వామి బండ ఆశయ్య దైద హర్షిత్,దైద హర్షిక తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

**- కాళోజీ వాకర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**
**- మహబూబాబాద్ ను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 3

మహబూబబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, సావిత్రిబాయి పూలే జయంతి అదేవిధంగా వాకింగ్ ట్రాక్ శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.

కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ కు ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరులో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో ఉత్తమ సేవా పురస్కారము రావడం అభినందనీయమని అన్నారు. అణగారిన వర్గాల ప్రజలు, స్త్రీల అభ్యున్నతి కొరకు జీవితాంతం కృషిచేసిన వ్యక్తి, భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వము మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి చేసిన ఆ మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతి



కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించడం జరిగిందని ఈరోజు దానికి శంకుస్థాపన చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈ నూతన సంవత్సరంలో మహబూబాబాద్ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని దాని కొరకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో ఉన్న సామాజిక కట్టుబాటును ఎదిరించి అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధికి, స్త్రీల సాధికారతకు తన జీవితాంతం భర్త జ్యోతిరావుపూలేగారితోకలిసికృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. విద్య ద్వారానే బలహీన వర్గాల అభివృద్ధి, స్త్రీల సాధికారత సాధ్యమవుతుందని నమ్మి 1948లోనే బాలికల కొరకు పూణేలో పాఠశాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అలాంటి మహనీయురాలి జన్మదినాన్ని మహిళా విద్యా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ద్వారా ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే మత్తుపదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం వంటిసామాజికసేవాకార్యక్రమాలుకూడానిర్వహిస్తున్నామని తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు కేటాయించి శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు భూక్యా మురళి నాయక్ గారికి అసోసియేషన్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డ్ కౌన్సిలర్ దండబోయిన వెంకన్న, డి ఈ ఉపేందర్, నిమ్మల శ్రీను, ఖలీల్, అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య కోశాధికారి సోమ విష్ణువర్ధన్ గూడూరు నాగేశ్వరరావు, హట్యా నాయక్, మందాటి మధుసూదన్ రావు, రాచకొండ ఉపేందర్, తోడేటి వెంకన్న, మద్దెర్ల రాజన్న, పులి దామోదర్, గోనే శ్యామ్ రావు, జర్పుల వీరన్న, కొడెం శ్రీనివాస్, డోలి జగదీష్, మేడ వెంకట్, పూజారి వెంకటేశ్వర్లు, మాచర్ల సుధాకర్, కుర్ర మహేష్, అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు

# రోడ్డుపై కోతులకు ఆహారం వేస్తే కఠిన చర్యలు

జనసముద్రం న్యూస్, భీమారం:

భీమారం నుండి జైపూర్ మధ్యలో గల అటవీ ప్రాంతంలో వాహనదారులు కోతులకు రోడ్డు ప్రక్కన ఆహారం వేయడంతో అవి రోడ్డు పైకి రావడంతో ప్రమాదాల గురై చనిపోతున్నాయని అలాగే అవి బయట ఆహారానికి అలవాటు పడి స్థానిక గ్రామాలలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని కాబట్టి వాహనదారులు వాటికి అడవిలో దొరికే వి కాకుండా మనుషులు తినే వాటిని వేయడం ద్వారా గ్రామాల్లోకి వచ్చే విధంగా కోతులు తయారవుతున్నాయని కాబట్టే ప్రజలు ఎవరు కూడా కోతులకు ఆహారం వేయవద్దన్నారు భీమారం అటవీ ప్రాంతంలో కోతులకు ఆహారం వేస్తున్న కరీంనగర్ జిల్లా ముగ్ధం పూర్ గ్రామానికి చెందిన ఓదెలు అనే వ్యక్తికి మూడు వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి సర్వేశ్వర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకర్ రావు డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ ఫారెస్ట్ బీట్ అధికారులు బానేష్ శివకుమార్ పాల్గొన్నారు

# మాధవరం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

మునగాల ప్రతినిధి (జనసముద్రం న్యూస్) జనవరి 3
మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక మండల కమిటీ అధ్యక్షుడు ఎస్.కె ద స్తగిరి ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించడం జరిగింది. గ్రామ అధ్యక్షుడుగా ఎస్కే సైదా కార్యదర్శిగా గంధం నాగరాజు కోశాధికారిగా ఎస్ ప్రసాద్ సహాయ కార్యదర్శిగా ఎస్.కె నాగుల్ ఉపాధ్యక్షులుగా రఫీ కార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు ఎస్కే దస్తగిరి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్రబాబు టౌన్ కమిటీ అధ్యక్షుడు పల్లి నాగరాజు



గ్రామ సీనియర్ కమిటీ అధ్యక్షుడు మామిడి గురవయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ టి ఆర్ ఐ నూతన డైరెక్టర్ గా కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతల స్వీకరణ



యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.03,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

భూదాన్ పోచంపల్లి మండలంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ విద్యా సంస్థకు నూతన డైరెక్టర్ గా నియమితులైన కిషోర్ రెడ్డి శుక్రవారం రోజున సంస్థ కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన డైరెక్టర్ కిషోర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి,డైరెక్టర్ స్థానంలో కూర్చోబెట్టడం జరిగింది. తోలుత సంస్థ ఆవరణలో గల సంస్థ ఆవరణలో గల స్వామి రామానంద తీర్థ విగ్రహానికి ఎమ్మెల్యే డైరెక్టర్ తో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఆర్ లక్ష్మి,తడక వెంకటేష్,రమేష్,పాక మల్లేష్ యాదవ్,భారత లవ్ కుమార్,మర్రి నరసింహారెడ్డి,కరుణాకర్ రెడ్డి,రామ్ రెడ్డి,చక్రవర్తి తో పాటు సంస్థ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు ఘన నివాళి అర్పించిన బీసీ ఐక్యవేదిక ప్రతినిధులు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 03:
చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా, బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ చౌరస్తాలో గల సావిత్రి బాయి పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీల ఐక్యవేదిక ప్రతినిధులు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీసీల ఐక్యవేదిక ప్రతినిధి కుమ్మరి రాజు మాట్లాడుతూ సంఘ సంస్కర్త, మహిళల అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాలపై అగ్రవర్ణ కులాలు చేస్తున్న ఆధిపత్యాన్ని నుండి ఎన్నో అవమానాలను భరించి, మహిళలకు చదువుతూనే గౌరవం, తమ కాళ్ళ పైన తాము నిల్చొని బ్రతకగల ఆత్మస్థైర్యం ఏర్పడుతుందని ఆ రోజుల్లోనే గ్రహించి, మహిళల కోసం ఎనలేని కృషిచేసిన



మొదటి పంతులమ్మగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలే సేవలు వెలకట్టలేని అని అన్నారు. కార్యక్రమంలో బీసీల ఐక్యవేదికప్రతినిధులుకుమ్మరిరాజు,ఉదారి సత్యనారాయణ యాదవ్, జంగాల శ్రీరామ్ యాదవ్, సుజాత, మనీ, తో పాటు దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# బోడకుంటి మహేష్ స్మారక మెగా కబడ్డీ టోర్నమెంట్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో



ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 3 జనసముద్రం న్యూస్
ఖానాపూర్ నియోజకవర్గం లోని మంచిర్యాల్ జిల్లా లక్షపేట మండలంలో వెంకట్రావుపేట గ్రామంలో బోడకుంటి మహేష్ స్మారక స్ఫూర్తిస్తూ వారి కుటుంబ సభ్యులు కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు వారి జ్ఞాపకార్థంగా ఈనెల 13 14 తేదీలలో నిర్వహించనున్న కబడ్డీ టోర్నమెంట్ మొదటి బహుమతి 20వేల రూపాయలు రెండవ బహుమతి పదివేల రూపాయలు మూడవ బహుమతి 5000 రూపాయలు నిర్ణయించడం జరిగింది ఆసక్తి ఉన్నవారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎవరైనా పాల్గొనవచ్చు అని మేనేజ్ ఆర్గనైజర్స్ తెలిపారు ఆసక్తి గలవారు (తోట సాగర్, సెల్ 9550059924, తిప్పని మనోహర్,6300646894, బియ్యాల వెంకటేష్, 8790900604, కోన నరేష్ 9490882827, నెంబర్లకు ఫోన్ చేసి తమ జట్టు టీం ను ప్రకటించగలరని తెలిపారు ఈ టోర్నమెంట్ మ్యాట్ పైన మ్యాచులు నిర్వహించబడును ఒక క్రీడాకారుడు ఒకే టీం లో ఆడాలి జీన్స్ షర్ట్స్ కి అనుమతి లేదు గాయాలైనచో మేనేజ్మెంట్ బాధ్యత లేదు మ్యాచ్ ఆడేటప్పుడు మద్యం సేవించి ఆడినచో ఆ టీం ను రద్దు చేయబడును ఎంపైర్ నిర్ణయమే తుద నిర్ణయంగా ప్రకటిస్తాం

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్, భీమారం, జనవరి 3:
సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను భీమారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు సావిత్రిబాయి పూలే మహిళలకు చదువు బాల్య వివాహాలు మూఢనమ్మకాలు సతీసహగమనం లాంటి అనేక సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని మనకు ఉన్నది ఒకటే శత్రువు ఆ శత్రువు అజ్ఞానం విద్యావంతులమై ఆ శత్రువుని తుది ముట్టించడమే మన లక్ష్యం అన్నారు సావిత్రిబాయి మహిళల విద్యకు ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేల్పుల రాజేష్ మేడి విజయ మహిళలు పాల్గొన్నారు



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram